www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 304 ISSUE : 304 | మంగళవారం, 31 మార్చి, 2026 TUESDAY, MARCH 31, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## టిజిఈఏపీసెట్-2026కు ఏప్రిల్ 4 వరకు గడువు




2 లో..

## కల్తీ నియంత్రణకు
# ప్రత్యేక వ్యవస్థ



### ఈగల్, హైడ్రా తరహాలోనే ఏర్పాటు

- ఇందుకు కల్తీ నిరోధక చట్టాలను అధ్యయనం చేస్తాం
- పటిష్ట చర్యలు చేపడతాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సన్నబియ్యం పథకం ప్రారంభమై ఏడాది
- పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు శాసనసభ సెంట్రల్ హాలులో సన్నబియ్యంతో భోజనం ఏర్పాటు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 30: ఆహార కల్తీని నియంత్రించడానికి రాష్ట్రంలో ఒక ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొత్తగా తీసుకొచ్చిన ఈగల్, హైడ్రా తరహాలోనే ఆహార కల్తీని నియంత్రించడానికి కూడా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం దేశంలో ప్రస్తుతం అమలవుతున్న కల్తీ నిరోధక చట్టాలను అధ్యయనం చేసి పటిష్టమైన చర్యలు చేపడుతామని చెప్పారు. రాష్ట్రంలో 3.39 కోట్ల మందికి పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పథకం ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు శాసనసభ సెంట్రల్ హాలులో సన్నబియ్యంతో భోజనం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి గారితో పాటు మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొని భోజనం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మీడియాతో ముచ్చటిస్తూ.. "రేషన్ షాపుల ద్వారా దొడ్డుబియ్యం అందించినా తినేవారు లేకపోవడంతో ఆ బియ్యాన్ని సన్నబియ్యంగా మిగతా 2లో..

## కేసీఆర్ వల్లే నాకు గుర్తింపు

- సీఎం రేవంత్ రెడ్డి
- డీలిమిటేషన్‌పై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారు
- తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామంటున్నారని మండిపాటు
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్న
- సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవు
- రాష్ట్ర ప్రజలందరికీ త్వరలో క్యాన్సర్ పరీక్షలు

2 లో..



## కొన ఊపిరితో
# నక్సలిజం!

- దేశంలో దాదాపు తుడిచిపెట్టుకుపోయింది
- 75 ఏండ్లు నక్సల్స్‌ను పెంచి పోషించింది కాంగ్రెస్సే
- అడవి బిడ్డలను అభివృద్ధికి దూరం చేసింది నక్సలైట్లే
- ఆయుధాలు చేత పట్టి పోరాడితే భారీ మూల్యం చెల్లించక తప్పదు
- లోక్‌సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సుదీర్ఘ ప్రకటన

న్యూఢిల్లీ: దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందని, మావోయిస్టు హింసాకాండకు నిలయమైన ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ నుంచి నక్సలిజాన్ని తుడిచిపెట్టామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా సోమవారం ప్రకటించారు. దేశం నుంచి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ ప్రభుత్వం విధించిన మార్చి 31వ తేదీ గడువు సమీపిస్తున్న వేళ సోమవారం లోక్‌సభలో అమిత్ షా 90 నిమిషాలపాటు నక్సల్ విముక్త భారత్‌పై ప్రసంగించారు. బస్తర్ ఇప్పుడు అభివృద్ధి బాటలో పయనిస్తున్నదని, మిగతా 2లో..

## నేడే డెడ్‌లైన్

- లోక్‌సభ వేదికగా మావోయిస్టులకు అమిత్ షా వార్నింగ్
- ఆయుధాలు వీడనోళ్ల అంతు చూస్తామని హెచ్చరిక

2



## తెలంగాణలో గడ్డి మందు నిషేధించాలి

2 లో..

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసెంబ్లీలో తీర్మానం
- 'పారాక్వాట్ డైక్లోరైడ్' వాడకంతో రైతులకు తీవ్ర అనారోగ్య సమస్యలు
- రైతులు, కూలీలకు తీవ్ర ఇబ్బందులని మంత్రి ఆవేదన

## త్వరగా డీల్ కుదుర్చుకోకపోతే
# విధ్వంసమే!



- హోర్ముజ్‌ను తక్షణం తెరవకపోతే విద్యుత్, చమురు కేంద్రాలన్నింటినీ పేల్చేస్తాం
- ఖర్గ్ ద్వీపాన్ని నామరూపాలు లేకుండా చేస్తాం
- ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు
- పాక్ మధ్యవర్తిత్వం మాకొద్దు
- తాము అమెరికాతో ప్రత్యక్ష చర్చలు జరపబోమని స్పష్టం
- ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ప్రకటన



వాషింగ్టన్ డీసీ/టెహ్రాన్: తమతో ఇరాన్ త్వరగా డీల్ కుదుర్చుకోకపోతే అక్కడి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌లను, ఖర్గ్ ద్వీపాన్ని నామరూపాలు లేకుండా చేస్తామని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం హెచ్చరించారు. చర్చల్లో కొంత పురోగతి ఉన్నప్పటికీ త్వరగా ఒప్పందం కుదరాలని తేల్చి చెప్పారు. తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఈ హెచ్చరిక చేశారు. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ వెంటనే తెరవకపోతే చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. 'ఇరాన్ కొత్త పాలకులతో అమెరికా చర్చలు జరుపుతోంది. ఇరాన్‌లో మిలిటరీ ఆపరేషన్ ముగింపు దిశగా ప్రయత్నాలు చేస్తున్నాము. ఇప్పటికే చాలా పురోగతి కనిపించింది. అయితే, ఏదైనా కారణంగా త్వరగా డీల్ కుదరకపోతే, హోర్ముజ్‌ను ఇరాన్ మిగతా 2లో..



## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- శాసనమండలిలో పద్దులపై చర్చ సందర్భంగా ఎంఎల్సీ విజయశాంతి



## రూ.కోటి విలువైన హాషిష్ ఆయిల్‌తో డ్రగ్ పెడ్లర్ అరెస్ట్

- హాశీష్ ఆయిల్ గురించి వివరిస్తున్న ఫ్యూచర్ సిటీ డీసీపీ నారాయణరెడ్డి మహేశ్వరం సిఐ రాఘవేందర్‌రెడ్డి, ఎస్సైలు ప్రసాద్, రాఘవేందర్, ధనుంజయ్

2 లో..

## అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధాన్ని ఆపాలి

- ఇందుకు కేంద్రం చొరవ తీసుకోవాలి
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో తీర్మానం
- మధ్యప్రాచ్యంలో యుద్ధం వల్ల దాదాపు 4వేల మంది మరణించారని భట్టి ఆవేదన



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 30: అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధాన్ని ఆపేలా కేంద్రం చొరవ చూపాలని తెలంగాణ శాసన సభ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో ప్రవేశపెట్టారు. మధ్యప్రాచ్యంలో యుద్ధం వల్ల దాదాపు 4 వేల మంది మరణించారని ఉప ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధ ప్రభావం ఆసియా దేశాలపై తీవ్రంగా పడుతోందని.. ఆర్థిక విధ్వంసం జరుగుతోందని తెలిపారు. యుద్ధ ప్రభావం భారత్‌పై ఎక్కువగా ఉందని భట్టి పేర్కొన్నారు. ఆయా దేశాల మధ్య ఉద్రిక్తతలు ఆగకపోతే మిగతా 2లో..

## ప్రజాస్వామ్య గొంతుకను నొక్కేందుకే
# 'హేట్ స్పీచ్' బిల్లు

- పౌర స్వేచ్ఛను హరించేలా 'క్రూరమైన ఆయుధం'
- భావప్రకటన స్వేచ్ఛకు, ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 30: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (ప్రివెన్షన్) బిల్లు'పై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లును పౌర స్వేచ్ఛను హరించే ఒక 'క్రూరమైన ఆయుధం'గా కేటీఆర్ అభివర్ణించారు. సోమవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం తన విమర్శకుల నోళ్లు మూయించేందుకే ఇటువంటి నిరంకుశ చట్టాలను తీసుకువస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చితే రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛకు, ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు వాటిల్లుతుందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక సామరస్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యతే అయినప్పటికీ, ఈ బిల్లులోని నిబంధనలు అత్యంత అస్పష్టంగా మిగతా 2లో..

# కల్తీ నియంత్రణకు ప్రత్యేక వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

మార్చే మాఫియా పెరిగిపోయింది. పైగా దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల ప్రభుత్వానికి ఖర్చు తప్ప పేదలకు ఉపయోగపడటం లేదు. అన్ని రకాలుగా ఆలోచనలు చేసిన తర్వాత పేదలు తినగలిగే సన్నబియ్యం అందించాలని ఈ పథకాన్ని ప్రారంభించాం. ఇందుకోసమే క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రకటించి సన్నవడ్లు పండించాలని రైతులను ప్రోత్సహించాం. అడిగిన ప్రతి వారికి రేషన్ కార్డు జారీ చేశాం. ఇదే తరహాలో రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ క్రమంలో పంట మార్పిడి విధానాలపై రైతుల్లో అవగాహన కల్పిస్తాం. వాణిజ్య ఇతర పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తాం.." అని అన్నారు.

## కేసీఆర్ వల్లే నాకు గుర్తింపు

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. మీడియాతో చిట్ చాట్



నిర్వహించిన ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై మాట్లాడారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని.. ఆయన్ను గృహ నిర్బంధం చేశారని తనకు అనుమానంగా ఉందన్నారు. దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని.. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని ఆయన అంటున్నారని మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ దీనిపై వితండవాదం చేస్తున్నారని ఆగ్రహించారు. 50 శాతం సీట్లు పెంచుతున్నామని చెప్పినా ఉత్తర భారతదేశానికి నేరుగా లాభం జరుగుతుందని ఆరోపించారు రేవంత్ రెడ్డి. రాజకీయంగా అవసరం ఉన్నప్పుడే సౌత్ ఇండియాను పట్టించుకోవడం లేదని.. ఇక నియోజకవర్గాల పునర్విభజన జరిగితే సౌత్ ఇండియా అవసరం లేకుండా పోతుందని విమర్శించారు. ఇది పార్టీల సమస్య కాదని.. సౌత్ ఇండియా, ప్రజా సమస్యని చెప్పుకొచ్చారు. దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలని.. సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవుపలికా రు. తిరుగులేని పాలన వస్తే నియంతృత్వం వస్తుం దని.. అది జరగటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దేశంలో బ్రూటల్ మెజార్టీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని.. బీజేపీ నాయకులు దీనిపై అవగాహన తెచ్చుకోవాలని హితవుపలికారు. బాగా పని చేస్తున్న సౌత్ ఇండియాను శిక్షించాలని చూస్తున్నారని మండిపడ్డారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు తాను కేరళలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.

### రాష్ట్ర ప్రజలందరికీ త్వరలో క్యాన్సర్ పరీక్షలు..

రాష్ట్ర ప్రజలందరికీ త్వరలో క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామని భరోసా కల్పించారు రేవంత్ రెడ్డి. పంట మార్పిడి విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం పెట్టారన్నారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని.. తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. తనకు, కేసీఆర్‌కు పోలిక లేదని.. ఎన్నికల వేళ తాము ఏం చెప్పామో అదే చేస్తున్నట్లు తేల్చి చెప్పారు. కేసీఆర్ చెప్పిన దానికి చేసిన దానికి సంబంధం లేదని.. ఆయన ఉండటం వల్లే తనకు పేరొచ్చిందని ఎద్దేవా చేశారు రేవంత్. అన్ని పథకాలు కలిపితేనే ప్రజాపాలన అని, రైతులకు అవగాహన కల్పించడంలో మీడియా కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియా సామాజిక బాధ్యత తీసుకోవాలని సూచించారు. రూ.500ల గ్యాస్ విధానంలో ఎలాంటి మార్పులు లేవని గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్రం సెస్ పేరుతో వసూలు చేస్తున్న డబ్బులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని.. 34 శాతం మాత్రమే తిరిగి ఇస్తున్నారని మండిపడ్డారు. కేంద్రానికి నచ్చిన రాష్ట్రాలకు మాత్రమే సెస్ ఇస్తున్నారని ఆరోపించారు రేవంత్ రెడ్డి.



# కోటి విలువైన హాషిష్ ఆయిల్‌తో డ్రగ్ పెడ్లర్ అరెస్ట్

• హాశీష్ ఆయిల్ గురించి వివరిస్తున్న ఫ్యూచర్ సిటీ డీసీపీ నారాయణరెడ్డి, మహేశ్వరం సిఐ రాఘవేందర్ రెడ్డి, ఎస్సైలు ప్రసాద్, రాఘవేందర్, ధనుంజయ్

మహేశ్వరం, (వార్త వేదిక సూర్య)-మార్చి 30:

మహేశ్వరం పోలీసులు, SOT సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్‌ను అరెస్ట్ చేసి రూ.1 కోటి విలువైన 9.402 కిలోల హాషిష్ ఆయిల్ ( గంజాయి నుండి తయారు చేసే మత్తు పదార్థం ) ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, మార్చి 29 సాయంత్రం సుమారు 5:30 గంటల సమయంలో విశ్వసనీయ సమాచారం అందడంతో మహేశ్వరం గేట్ బస్ స్టాప్ వద్ద పోలీసులు గస్తీ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కొర్రాబు చంటి బాబు (35)గా గుర్తించారు.విచారణలో అతను ఒడిశా రాష్ట్రం నుండి గంజాను సేకరించి, దానిని హాషిష్ ఆయిల్‌గా ప్రాసెస్ చేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చి తెలియని వ్యక్తులకు సరఫరా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు అంగీకరించాడు. అతని వద్ద నుండి 10 ప్యాకెట్లలో ఉన్న 9.402 కిలోల హాషిష్ ఆయిల్‌తో పాటు రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ వ్యవహారంలో రాజా రావు (A-2), మరో తెలియని వ్యక్తి (A-3) పరారీలో ఉన్నారు. నింది తుడిపై NDPS చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నా రు. డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని, అనుమానాస్పద సమా చారం ఉంటే వెంటనే 100 లేదా 8712662664కు తెలియజేయాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కొన ఊపిరితో నక్సలిజం!

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఘనత భద్రతా దళాలు, రాష్ట్ర పోలీసులు, స్థానిక గిరిజన సమాజానికే దక్కుతుందని ఆయన తెలిపారు. 'దేశంలో నక్సలిజం దాదాపు తుడిచిపెట్టుకుపోయింది. ఈ ప్రక్రియ మొత్తం అధికారికంగా పూర్తయిన తర్వాత దేశానికి తెలియజేస్తాం. అయితే మన దేశం నక్సల్స్ రహితంగా మారిందని చెప్పగలను' అని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను తిరస్కరించి ఆయుధాలు పట్టుకునే వారిని ఉపేక్షించబోమని, అటువంటి వారు మూల్యం చెల్లించాల్సిందేనని ఆయన చెప్పారు. ఏండ్ల తరబడి గిరిజన ప్రజలను చీకట్లో ఉంచారని, తమ సిద్ధాంతాన్ని వ్యాప్తి చేసేందుకు లెఫ్టిస్టులు వారిని తప్పుదోవ పట్టించారని ఆయన విమర్శించారు. స్వాతంత్ర్యం తర్వాత 60, 75 ఏండ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ గిరిజనుల అభివృద్ధిని పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. ఆరు దశాబ్దాల పాటు గిరిజనులకు ఇండ్లు, స్కూళ్లు లేదా మొబైల్ టవర్లను కాంగ్రెస్ అందుబాటులోకి తీసుకురాలేదు. కాని ఇప్పుడు మీరేం చేశారని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. 1970వ దశకం నుంచి వీటిని ఎందుకు సాధించలేకపోయారని నక్సలిజాన్ని సమర్థించే వారిని నేను ప్రశ్నిస్తున్నాను అని అమిత్ షా నిలదీశారు. బస్తర్ నుంచి నక్సలిజాన్ని దాదాపు పూర్తిగా నిర్మూలించామని, ప్రతి గ్రామంలో పాఠశాలలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో రేషన్ షాపులు ఏర్పాటు చేశామని, ప్రతి తహసీల్ పంచాయత్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గిరిజన తండాలకు అభివృద్ధి ఎందుకు చేరలేదని నక్సల్ సానుభూతిపరులను అమిత్ షా ప్రశ్నించారు. మావోయిస్టు భావజాలంతో



ప్రభావితురాలైన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పాలనలో నక్సల్బరీలో ప్రారంభమైన ఉద్యమం 12 రాష్ట్రాలకు వ్యాపించి, 17 శాతం భూభాగాన్ని ఆక్రమించి 10 శాతానికి పైగా జనాభాను ప్రభావితం చేసిందని ఆయన ఆరోపించారు. నక్సలైట్లను భగత్ సింగ్ లేదా బిర్సా ముండాతో పోల్చడాన్ని అమిత్ షా తప్పుపట్టారు. ఇదేం బరితెగింపు అని ఆయన ప్రశ్నించారు. భగత్ సింగ్, బిర్సా ముండా బ్రిటిష్ పాలకులపై పోరాడారని, కాని నక్సలైట్లు రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఆయుధాలు చేపట్టి అమాయక ప్రజలను హతమార్చారని ఆయన అన్నారు.

### 4800 మంది లొంగుబాటు

ప్రభుత్వం ఇచ్చిన పిలుపునకు స్పందించి 4,800 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2 వేల మందికిపైగా నక్సల్స్‌ను జైళ్లకు పంపామని అమిత్ షా చెప్పారు. తమ సిద్ధాంతాన్ని అనుసరించేలా గిరిజనులను నక్సల్స్ మార్చివేశారని, గిరిజనులు విద్యావంతులైతే తమతో ఉండరన్న భయంతో వారిని స్కూళ్లకు, బ్యాంకులకు, ఆరోగ్య కేంద్రాలకు దూరం చేశారని ఆయన ఆరోపించారు. నక్సల్ విముక్త భారత్ కోసం ప్రాణాలు కోల్పోయిన వేలాది జవాన్లకు ఆయన శ్రద్ధాంజలి ఘటించారు.

### నేడే డెడ్‌లైన్..

న్యూఢిల్లీ: నక్సలిజం నిర్మూలనపై లోక్‌సభలో చర్చ ముదలైంది. మావోయిస్టులపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్టేట్‌మెంట్ ఇచ్చారు. మావోయిస్టుల ఏరివేతకు రేపే(మార్చి 31) డెడ్ లైన్ అని తెలిపారు. బస్తర్‌లో ప్రస్తుతం మావోలు లేరని.. మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వెల్లడించారు. బస్తర్‌లో ఆదివాసీలకు ప్రస్తుతం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. అభివృద్ధి దిశగా బస్తర్ ప్రాంతం ముందుకెళ్తోందని తెలిపారు. మావోల లొంగుబాటుకు రేపే(మంగళవారం) ఆఖరి తేదీ అని.. అభివృద్ధి లేదంటూ ఆయుధాలు పట్టుకోవడం సరికాదని హితవుపలికారు అమిత్ షా. ఆయుధాలు వీడని వారి అంతు చూస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలో విలీన ప్రాంతాలను నిర్లక్ష్యం చేశారని.. కాంగ్రెస్ పాలనలోనే గిరిజన ప్రాంతాలు ఎందుకు అభివృద్ధి చెందలేదని ప్రశ్నించారు. వారి పాలనలో బస్తర్ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని.. గిరిజనులను 60 ఏళ్లపాటు కాంగ్రెస్ విస్మరించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ నిర్వాకం వల్లే దేశంలో మావోయిజం పెరిగిందని కేంద్ర హోంమంత్రి ఆరోపించారు. మావోయిజం వల్ల 12 రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడిందని అమిత్ షా ధ్వజమెత్తారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని.. తమ వల్లే నక్సల్స్ విముక్త భారత్ సాధ్యమవుతోందని లోక్‌సభ వేదికగా కేంద్ర మంత్రి ప్రకటించారు.




# త్వరగా డీల్ కుదుర్చుకోకపోతే విధ్వంసమే!

(మొదటి పేజీ తరువాయి)

తక్షణం తెరవకపోతే అక్కడి విద్యుత్ కేంద్రాలు, చమురు కేంద్రాలు అన్నిటినీ పేల్చేసి మరీ గుడ్ బై చెబుతాము. ఖర్గ్ ద్వీపాన్ని కూడా నామరూపాలు లేకుండా చేస్తాము. ఇప్పటివరకూ మేము సంయమనం పాటిస్తూ వాటి జోలికి వెళ్లలేదు' అని ట్రంప్ పోస్టు పెట్టారు. అమెరికా సైనికులు, ఇతరులను ఇబ్బంది పెట్టిన ఇరాన్ మునుపటి పాలకులపై ప్రతీకారంగా ఇదంతా చేస్తామని అన్నారు. యూఎస్‌తో ఎలాంటి చర్చలు జరపట్లేదని ఇరాన్ తాజాగా మరోసారి స్పష్టం చేసింది. కానీ, పాక్ ద్వారా సందేశాల్ని ఇరాన్ పంపించినట్టు అక్కడి ప్రభుత్వ మీడియాలో ఓ కథనం వెలువడింది. అమెరికా అధ్యక్షుడు ప్రతిపాదించిన 15 పాయింట్ల ప్లాన్‌కు ప్రతిస్పందనగా ఇరాన్ తమ సందేశాన్ని పంపించిందని పేర్కొంది. 'యూఎస్‌తో నేరుగా ఎలాంటి చర్చలు లేవు. మధ్యవర్తుల ద్వారా ఆచరణ సాధ్యం కాని డిమాండ్స్ మాత్రమే మాకు వస్తున్నాయి. పాక్ వేదికలతో మాకేమీ సంబంధం లేదు. మేము ఆ చర్చల్లో పాల్గొనలేదు. యుద్ధం ముగించాలని ఇరుగుపొరుగు దేశాలు పిలుపునివ్వడాన్ని స్వాగతిస్తున్నాము. కానీ యుద్ధాన్ని అసలు ప్రారంభించింది ఎవరో మర్చిపోకూడదు' అని ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఇక సోమవారం కూడా అమెరికా, ఇజ్రాయెల్‌లు ఇరాన్‌పై దాడులు కొనసాగించాయి. ఇరాన్ కూడా గల్ఫ్ దేశాలపై దాడులు చేసింది. కువైట్‌లోని నీటి, విద్యుత్ ప్లాంట్‌పై దాడి చేసింది.

### పాక్ మధ్యవర్తిత్వం మాకొద్దు

టెహ్రాన్: పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ద్వారా వచ్చే సలహాలను పాటించబోమని ఇరాన్ మంగళవారం స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గించాలని తమపై ఒత్తిడి పెరిగినప్పటికీ, ఆ తరహా మధ్యవర్తిత్వ చర్చల్లో తాము పాల్గొనబోమని వెల్లడించింది. ఈ మేరకు ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్, ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఒక ప్రకటన విడుదల చేశారు. తాము అమెరికాతో ప్రత్యక్ష చర్చలు జరపబోమని తెలిపారు. పాక్ చేస్తున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాలు ఆ దేశం సొంత చొరవ అని, వాటిలో తాము పాల్గొనబోమని చెప్పారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గించే చర్చల్లో కీలక పాత్ర పోషిస్తున్నామని పాక్ ప్రకటించుకొన్న వేళ ఇరాన్ ఈ ప్రకటన చేసింది. పాక్ నిర్వహించే చర్చల్లో పాల్గొంటామని ఇరాన్, అమెరికా ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించలేదు.

# అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధాన్ని ఆపాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ దేశాల భవిష్యత్తు మరింత ఆందోళనకరంగా మారొచ్చని అభిప్రాయపడ్డారు. ఇది ఇప్పుడు ఆగకపోతే మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీయవచ్చని హెచ్చరించారు. అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధాన్ని ఖండిస్తున్నామని.. ఆయా దేశాల మధ్య శాంతి పరిఢవిల్లాలని ఆకాంక్షించారు. యుద్ధాన్ని ఆపే దిశగా భారత ప్రభుత్వం ప్రయత్నం చేయాలని తీర్మానం చేస్తున్నట్లు ప్రకటించారు భట్టి విక్రమార్క.

# తెలంగాణలో గడ్డి మందు నిషేధించాలి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 30:

తెలంగాణలో పారాక్వాట్ డైక్లోరైడ్(గడ్డి మందు)ని నిషేధించాలని అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రవేశపెట్టారు. రైతులు వ్యవసాయానికి వాడుతున్న పారాక్వాట్ డైక్లోరైడ్ ప్రమాదకరంగా మారిందని.. అందుకే తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు సభ్యులకు మంత్రి వివరించారు. ఇది ప్రాణాంతక రసాయనమని.. దీన్ని అనేక దేశాల్లో నిషేధించారని తెలిపారు. పారాక్వాట్ డైక్లోరైడ్ వాడడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలతో రైతులు, రైతు కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వాడి అనేక మంది అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు. సుస్థిర సేంద్రీయ వ్యవసాయ లక్ష్యాలకు ఇది అడ్డుగా మారిందని.. దీని తయారీ, వాడకం, రవాణా, దిగుమతి ఇలా అన్ని విధాలుగా నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు గడ్డి మందుని నిషేధించాలని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తూ రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేశారు.

# ఉద్యమకారులకిచ్చిన హామీలు నెరవేర్చాలి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 30:

అధికారంలోకి వచ్చి రెండేండ్లు దాటిపోయిందని.. అయినప్పటి కీ ఉద్యమకారులకు పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాలేదని సొంత పార్టీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి నిలదీశారు. మండలిలో సోమవారం పద్దులపై చర్చ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారులు లేకపోతే, ఈ రోజు రాష్ట్రంలో ముఖ్యమంత్రులు కానీ, మంత్రులు కానీ ఉండేవారా? అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజలతోపాటు వివిధ సందర్భాల్లో ఉద్యమకారులకు ఇచ్చిన ప్రతి హామీనీ ప్రభుత్వం తప్పనిసరిగా నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలం, ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం, ప్రాణాలర్పించిన వారి కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం, నెలకు రూ.25 వేల అమరవీరుల గౌరవ పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చామని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు అయినప్పటికీ ఉద్యమకారులకు ఇంకా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, ఎందుకు ఆలస్యమవుతున్నదో అర్థం కావడం లేదని వాపోయారు. ఉద్యమకారులను ఆదుకోవడం ప్రభుత్వ తప్పనిసరి బాధ్యతని చెప్పారు. ఆ బాధ్యతను కాంగ్రెస్ ప్రభు త్వం సక్రమంగా నిర్వర్తిస్తే చరిత్రలో నిలుస్తుందని, వారిని నిర్లక్ష్యం చేస్తే మాత్రం అది చారిత్రక తప్పిదంగా మిగిలిపోతుందని హెచ్చరించారు. ఉద్యమకారులను గుర్తించి, వారికి తగిన గౌరవం, పునరావాసం కల్పించాల్సిన అవసరముందని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యమకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇస్తామని హామీ ఇచ్చామని ఇంకా ఇవ్వలేదని అన్నారు. కమిటీ వేస్తామని చెప్పడం వల్ల మరింత కాలయాపన అవుతుందే తప్ప.. ఉద్యమకారులకు న్యాయం జరుగదని పేర్కొన్నారు.

# టిజిఈఏపీసెట్-2026కు ఏప్రిల్ 4 వరకు గడువు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 30:

ఇంజనీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఈఏపీసెట్-2026 పరీక్ష రాయాలనుకునే అభ్యర్థులు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని కన్వీనర్ డాక్టర్ కె. విజయకుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఏపీసెట్ పరీక్షలు మే నెలలో జరగనున్నాయి. సోమవారం వరకు ఇంజనీరింగ్ విభాగంలో 1,84,027, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో 76,162, రెండింటికీ కలిపి మొత్తం 238 దరఖాస్తులు వచ్చాయి. కాగా అన్ని విభాగాల్లో మొత్తం 2,60,427 దరఖాస్తులు వచ్చినట్లు కన్వీనర్ తన ప్రకటనలో పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోలేని వారు ఏప్రిల్ 10 లోపు రూ.250తో, ఏప్రిల్ 15 లోపు రూ. 500, 20వ తేదీ లోపు రూ. 2,500, ఏప్రిల్ 24లోపు రూ. 5 వేలు, మే 2 వరకు రూ. 5 వేల ఆలస్య రుసుముతో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచి చూడకుండా, ఏప్రిల్ 4లోపే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం www.eapcet.tgche.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని తెలిపారు.

# పజాస్వామ్య గొంతుకను నొక్కేందుకే 'హేట్ స్పీచ్' బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయని ఆయన విమర్శించారు. 'అమలు యంత్రాంగం ఆధారాల కంటే అధికారుల వ్యక్తిగత అభిప్రాయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేలా ఈ బిల్లు రూపకల్పన జరిగింది. ఇది కచ్చితంగా దుర్వినియోగానికి దారితీస్తుంది'అని కేటీఆర్ పేర్కొన్నారు. బిల్లులో ఉపయోగించిన 'వ్యతిరేక భావాలు ప్రేరేపించడం','సామాజిక సమగ్రతను దెబ్బతీయడం' వంటి పదాలకు స్పష్టమైన న్యాయ పరిమితులు లేవని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలను లక్ష్యంగా చేసుకునేందుకే ఈ పదజాలాన్ని పొందుపరిచారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాలను విమర్శిస్తే వాటిని 'ఫేక్ న్యూస్'గా ముద్రవేసి జైలుకు పంపే ప్రమాదం పొంచి ఉందన్నారు. 'శ్రేయా సింఘల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు. కేవలం ప్రత్యక్ష హింసకు ప్రేరేపించే మాటలపైనే నియంత్రణ ఉండాలని, విమర్శ లేదా వ్యంగ్యం శిక్షార్హం కాదని కోర్టు స్పష్టం చేసిందని ఆయన తెలిపారు. ఈ పరిమితిని మించి చట్టాలు చేయడం ఆర్టికల్ 19(1)(a) ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని స్పష్టం చేశారు. ఏడు నుంచి పది సంవత్సరాల వరకు జైలు శిక్షలను ప్రతిపాదించడం ద్వారా ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టించాలని ప్రభుత్వం చూస్తోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జర్నలిస్టులు, విద్యార్థులు, సామాన్యులు తమ అభిప్రాయాలను పంచుకోవాలంటేనే భయపడేలా ఈ శిక్షలు ఉన్నాయి. ఇప్పటికే దేశంలో హేట్ స్పీచ్‌పై తగినన్ని చట్టాలు ఉండగా, అదనంగా ఈ చట్టం తీసుకురావడంలో ఆంతర్యం ఏమిటి..?'అని కేటీఆర్ ప్రశ్నించారు. వెంటనే ఈ బిల్లును పున: పరిశీలించాలని, ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ అణచివేత ధోరణిని వీడాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## శానిటేషన్ సిబ్బందితో సమావేశం అయిన మాజీ కార్పొరేటర్ డా హేమ సామల

సికింద్రాబాద్, మార్చి 30(వార్త వేదిక సూర్య)

మాజీ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ గారు జి హెచ్ ఎం సి శానిటేషన్ ఏ ఈ వినయ్ గారితో మరియు ఎస్ ఆఫ్ ఐ, జవాన్లతో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా డివిజన్ లోని పలు ప్రాంతాల్లో నుండి ఫిర్యాదులు ఎక్కువగా అందుతున్నట్లు వారి తెలిపారు చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఎస్ ఆఫ్ ఐ,జవాన్లను ఆదేశించారు ఇదే పరిస్థితి పునరావృతం అయితే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు ఇకనుండి ప్రొద్దున ఆకస్మిక తనిఖీ చేపడతామని తెలిపారు ఇదిలా ఉండగా పరిశుద్య కార్మికులు కొరత ఉందని ఆమె దృష్టికి తీసుకొచ్చారు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చోట పరిశుద్య కార్మికులను రిక్రూట్ చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి శానిటేషన్ ఏ ఈ వినయ్,ఎస్ ఆఫ్ ఐ జవాన్లు తదితరులు పాల్గొన్నారు

## మణికొండ--నెక్నంపూర్ సమస్యలపై కమిషనర్‌ను కలిసిన సిటిజన్స్

కౌన్సిల్

**అనుమతి లేకుండా రోడ్ల తవ్వకాలు... బిల్డర్లపై ఫిర్యాదు**

మైలర్ దేవ్ పల్లి, మర్చి 30 ( వార్త వేదిక సూర్య ) :




సైబరాబాద్‌లోని మణికొండ, నెక్నంపూర్ డివిజన్లలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ది సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధులు సోమవారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజనను కలిశారు. "ప్రజా వాణి" కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ భేటీలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ాటీం 4 బిల్డర్ సంస్థ అనుమతులు లేకుండా బలమైన రహదారిని తవ్వి మురుగు నీటి డ్రైనేజీ లైన్ వేసినట్లు ప్రతినిధులు ఆరోపించారు. దీని వల్ల రహదారి దెబ్బతిని ప్రజా ధనంతో పలుమార్లు పునర్నిర్మాణం చేయాల్సి వచ్చిందని తెలిపారు. అదేవిధంగా, నివాస ప్రాంతాల మధ్య పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి లేకుండా రెడీ మిక్స్ ప్లాంట్ నిర్వహిస్తున్నారని ఫిర్యాదు చేశారు.పంచవటి కాలనీలోని పందెం వాగు మురుగు కాలువగా మారిందని, స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులు సరిగా చేయకపోవడంతో సమస్య మరింత తీవ్రమైందని చెప్పారు. అదే ప్రాంతంలో మరో రెడీ మిక్స్ ప్లాంట్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని, అది ప్రారంభమైతే స్థానికులకు ఇబ్బందులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

వైఎస్ఆర్ కాలనీలో డ్రైనేజీ పనుల కోసం తవ్విన రహదారులు ఆరు నెలలు గడిచినా పూర్తి కాలేదని, అధికారులు స్పందించడంలేదని మండిపడ్డారు. పోయినీర్ కాలనీలోని పార్కును నర్సరీగా మార్చి నిరుపయోగంగా వదిలేశారని, దానిని పునరుద్ధరించి పిల్లల ఆటస్థలంగా, జిమ్ పరికరాలతో అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధులు సీతారం ధూళిపాళ, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, షేక్ ఆరిఫ్ మొహమ్మద్, సుమనళిని, నూకల మంజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిఎస్ ఆర్కెపురం పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్ మార్చి 30(వార్త వేదిక సూర్య)



మండల పరిషత్ ( ఎంపిపిఎస్) ఆర్కెపురం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఘనంగా స్థానిక హెడ్ మాస్టర్ బి.కల్పన ఆధ్వర్యంలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా 4వ తరగతి విద్యార్థులు 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయు పాత్రలలో చక్కగా పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఎస్జిటీలు సయ్యద్ రూహి, టి.వర్షా తదితరులున్నారు

# దుర్గానగర్‌లో మురుగునీటి మధ్యే చిన్నారుల ప్రయాణం



## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వైఫల్యమే దీనికి కారణం: సురెడ్డి వినయ్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, మర్చి 30 ( వార్త వేదిక సూర్య ) :

మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని దుర్గానగర్‌లో సోమవారం బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి బస్తీ పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దుర్గా ప్లే స్కూల్ సమీపంలో గత రెండు నెలలుగా ఓపెన్ డ్రైనేజీ నీరు వీధుల్లో పారుతుండటం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని అన్నారు. సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

మురుగు నీరు వీధుల్లో నిల్వ ఉండటంతో చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, దోమల పెరుగుదలతో జ్వరాలు మరియు వైరల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ సంబంధిత శాఖలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు.

తక్షణమే డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, ప్రాంతంలో శుభ్రత చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రకాష్ గౌడ్ ప్రజల కష్టాలను గాలికొదిలేశారు.

ఆయన కేవలం ఫంక్షన్లు, షాపుల ప్రారంభోత్సవాలకే పరిమిత మయ్యారు తప్ప బస్తీ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు.ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్న ఈ నిర్లక్ష్య పాలనను ప్రజలు ఇక సహించరని, వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చే నాయకులకు ప్రజలు గట్టి బుద్ధి చెప్పడం ఖాయమని వినయ్ రెడ్డి హెచ్చరించారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరిం చకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదికే రాజు, బొమ్మరాజు నర్సింహ, బల్లా శ్రీనివాస్ యాదవ్, ఆదికే మహేందర్, గుదూరి అంజి, దీకొండ వేణు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక..

# 'గాయత్రీ' క్షేత్రం!



**-- 45 ఏళ్ల క్రితం ఆచార్య రంగ రామానుజయ వేసిన ఆధ్యాత్మిక బీజం**

**-- 900 గజాల భూమి దానం.. ఏడుగురు దేవతామూర్తుల ప్రతిష్ఠ**

**-- ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ 'సంకల్పం'**

**-- సామాజిక బాధ్యతలోనూ ముందడుగు..**

**యువతకు ఉచిత శిక్షణ**

మైలర్ దేవ్ పల్లి, మర్చి 30 ( వార్త వేదిక సూర్య ) :

ఓం భూర్భువస్సువః.." అని పలికే గాయత్రీ మంత్రం విశ్వశక్తికి మూలం. ఆ శబ్ద తరంగాలు ఎక్కడ ప్రతిధ్వనిస్తాయో అక్కడ అజ్ఞానం తొలగి విజ్ఞానం వికసిస్తుంది. సరిగ్గా 45 ఏళ్ల క్రితం, మైలార్‌దేవ్ పల్లిలోని చెల్క బావి వినాయక్ నగర్ ప్రాంతంలో అటువంటి ఒక ఆధ్యాత్మిక బీజాన్ని నాటారు కీర్తిశేషులు ఆచార్య రంగ రామానుజయ . నేడు ఆ విత్తనం ఒక మహావృక్షమై, భక్తుల పాలిట కల్పవృక్షంగా మారుతోంది.సాధారణంగా మనుషులు ఆస్తులను కూడబెట్టుకోవాలని చూస్తారు. కానీ, రంగ రామానుజయ భవిష్యత్ తరాల కోసం ఆధ్యాత్మిక సంపదను మిగిల్చాలని తపించారు. సుమారు 900 గజాల తన సొంత భూమిని దైవకార్యానికి ధారపోసి, అక్కడ గాయత్రీ మాత దేవాలయాన్ని నిర్మించారు. కేవలం గాయత్రీ మాతే కాకుండా.. సకల విద్యల అధిదేవత సరస్వతి, ఐశ్వర్య ప్రదాయిని లక్ష్మి, జగన్నాటక సూత్రధారి కృష్ణుడు, బ్రహ్మ, శివుడు మరియు నారదుల విగ్రహాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించి, ఈ క్షేత్రాన్ని ఒక సంపూర్ణ దైవ నిలయంగా తీర్చిదిద్దారు. 1992లో ఆయన భౌతికంగా మనల్ని విడిచి వెళ్లినా, ఆయన ప్రతిష్టించిన విగ్రహాలలో భక్తులు నేటికీ ఆయన ఆశయాలను చూసుకుంటున్నారు.గాయత్రీ మాత అంటే కేవలం ఒక దేవత మాత్రమే కాదు, ఆమె 'వేదమాత'. బుద్ధిని ప్రేరేపించే శక్తి. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ప్రశాంతత కరువైన వేళ, గాయత్రీ మాత సన్నిధి భక్తులకు కొండంత అండగా నిలుస్తోంది.మనిషిని మనీషిగా మార్చే శక్తి ఒక్క జ్ఞానానికే ఉంది, ఆ జ్ఞానాన్ని ప్రసాదించే తల్లి ఈ గాయత్రీ మాత. మంచి కార్యానికి చేయూతనివ్వడం భగవంతుడికి ఇచ్చే అతిపెద్ద నైవేద్యం. గాయత్రీ మాత ఆలయ పునరుద్ధరణకు, అభివృద్ధికి దాతలు తమ వంతు సహకారం




అందించాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు. మీ చిన్న సహాయం రాబోయే తరాలకు ఒక గొప్ప ఆధ్యాత్మిక వారసత్వాన్ని అందిస్తుంది అన్నారు. దేవాలయం అంటే కేవలం ప్రార్థనా మందిరం మాత్రమే కాదు, అది ఒక క్రమశిక్షణను నేర్పే కేంద్రం అని ఈ కమిటీ నిరూపిస్తోంది. ప్రధాన కార్యదర్శి ఉమ్మలు రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యువతకు ఉచిత కరాటే, శిక్షణ ఇస్తున్నారు. యువత సన్మార్గంలో నడిచేలా, శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని పొందేలా ఈ శిక్షణ సాగుతోంది అదే విధంగా ఆత్మవిశ్వాసాన్ని, మానసిక ధైర్యాన్ని నింపేందుకు ఆలయ ప్రాంగణంలో నిత్యం హనుమాన్ చాలీసా పారాయణం చేయిస్తున్నారు.

నూతన కార్యవర్గం : సంఘం మహేష్ (అధ్యక్షులు), పొనబోయిన సాయి యాదవ్, వదునాల మహేష్ (ఉపాధ్యక్షులు), ఉమ్మలు రామాంజనేయులు (ప్రధాన కార్యదర్శి), తూర్పు శివ రెడ్డి, అన్వాడ ఆనంద్ యాదవ్, రాయికంటి సుభాష్ (సహాయ కార్యదర్శులు), వద్దునాల రాజు (కోశాధికారి), ఏముల శివ, ఎస్. సురేష్, జి. అంజయ్య, వై. నరహరి, బుచ్చయ్య, రాజు, నగేష్ (సలహాదారులు) మరియు కార్యవర్గ సభ్యుల బృందం ఈ పవిత్ర కార్యంలో పాలుపంచు కుంటు న్నారు.ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నూతన కమిటీ సభ్యులు కోరుతున్నారు. మహోన్నత ఆశయంతో ప్రారంభమైన ఈ దేవాలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, మార్చి 30(వార్త వేదిక సూర్య)

సోమవారం 2 దీఎఖ నివాసులతో కలసి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొన్నారు.


అనంతరం అధికారులతో ప్రాధానిద్యం వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి పెండింగ్ లో ఉన్న 2దీఎఖ కేటాయించాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు





## కబ్జాకు గురైన పార్కులు, రోడ్ల పరిరక్షణకు హైడ్రా కమిషనర్‌కు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జైపాల్ రెడ్డి వినతి

మైలర్ దేవ్ పల్లి, మర్చి 30 ( వార్త వేదిక సూర్య ) :







అత్తాపూర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ప్రజా అవసరాల కోసం కేటాయించిన పార్కులు, రహదారులు అక్రమ కబ్జాలకు గురవుతున్నాయని, వాటిని తక్షణమే పరిరక్షించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం బుద్ధ భవన్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్ర మంలో ఆయన హైడ్రా కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. టీఎన్జీవోస్ కాలనీలో పబ్లిక్ పార్కులకు కేటాయించిన స్థలాలు క్రమంగా ఆక్రమణలకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 40 ఫీట్ల రహదారిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా కబ్జా చేశారని, దీనివల్ల కాలనీ నివాసితులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. పద్మశాలి పురం, వివేకానంద విగ్రహం సమీపం, శ్రీ రామకృష్ణ సేవా సమితి పరిధిలో ఈ ఆక్రమణలు అధికంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఆక్రమణలకు గురైన భూములను గుర్తించేందుకు వీలుగా టీఎన్జీవోస్ కాలనీకి సంబంధించిన అధికారిక లేఅవుట్‌ను కమిషనర్‌కు అందజేశారు. ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో నుంచి విడిపించాలని కోరారు. వినతిపై స్పందించిన హైడ్రా అధికారులు.. కాలనీలోని అక్రమ ఆక్రమణలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పార్కులు, రోడ్ల వంటి ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే సహించేది లేదని, వాటిని తిరిగి స్వాధీనం చేసుకుని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు.

# ఆర్టిజన్ల గర్జన: రెగ్యులరైజ్ చేసే వరకు పోరు ఆగదు!

### రాజేంద్రనగర్ విద్యుత్ శాఖ కార్యాలయం ముందు భారీ ధర్నా

### విధులు బహిష్కరించి నిరసన తెలిపిన 100 మంది కార్మికులు



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 30 ( వార్త వేదిక సూర్య ) :**
తమను వెంటనే రెగ్యులరైజ్ చేసి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ రాజేంద్రనగర్ విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం వద్ద ఆర్టిజన్ కార్మికులు కదం తొక్కారు. సోమవారం ఆర్టిజన్ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు తమ విధులను బహిష్కరించి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రాణాలు పణంగా పెట్టినా పట్టించుకోరా?

ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కే. రాజు, ఎన్. స్వామి, సాజిద్ భాష, సీతారాం నాయక్, నాగేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యుత్ రంగంలో ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న తమను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. 2010 నుంచి సుమారు 2,000 మంది కార్మికులు సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నా ఏ ప్రభుత్వమూ కనికరించలేదని వారు విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర ధరలు, ఇంటి ఖర్చుల దృష్ట్యా తమకు వచ్చే చాలీచాలని వేతనాలతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కనీసం ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి తమ బాధలను గుర్తించి, న్యాయం చేయాలని కోరారు. తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ మరియు డివిజన్ పరిధిలోని సుమారు వందమంది ఆర్టిజన్ కార్మికులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు



## ఆరెకంటి గడ్డం రాములయ్య మృతి చాల బాధాకరం కేతావత్ భిల్యా నాయక్

**దేవరకొండ మార్చి 30 ( వార్త వేదిక సూర్య):-**



నేరుడుగుమ్మ గ్రామానికి చెందిన ఆరకంటి గడ్డం రాములయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ నేరెడుగుమ్మ గ్రామానికి చేరుకొని రాములయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాములు, సైదులు,ముత్యాలు, ఆంజనేయులు, కృష్ణ,సాలయ్య,వెంకటయ్య, నాగరాజు,హరి నాయక్,మోతిరాం నాయక్, జైపాల్ నాయక్ పాల్గొన్నారు

## రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్, కేతావత్ భిల్యా నాయక్



**దేవరకొండ మార్చ్ 30 (వార్త వేదిక సూర్య):-**
నేరెడుగుమ్మ మండల పరిధిలోని గుర్రపుతండా కు చెందిన ఇస్లావత్ సుక్య నాయక్ కుమారుడు నవీన్ --అనుశ్రీ ల రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్, కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో రమావత్ రమేష్ నాయక్,హరి నాయక్,తులసి రాం నాయక్, మోతిరాం, బొడ్డు పల్లి క్రిష్ణ, జైపాల్ నాయక్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## శ్రీ హనుమాన్ మెడికల్ ఏజెన్సీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్

**దేవరకొండ మార్చి 30 (వార్త వేదిక సూర్య ):-**



కొండమల్లెపల్లి మండల కేంద్రంలో శ్రీ హనుమాన్ మెడికల్ ఏజెన్సీ ప్రారంభోత్సవంలో పాల్గొని యాజమాని అంజి గారికి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ అనంతరం మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే ఈ మెడికల్ ఏజెన్సీ ని అందరూ ఉపయోగించుకొవాలని అతి తక్కువ ధరలకే ఇక్కడ మెడిసిన్స్ లభిస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో హరి నాయక్, మోతిరాం నాయక్, జైపాల్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## నల్గొండ పట్టణ వినియోగదారులకు గ్యాస్ సరఫరా మరియు జాగ్రత్తలపై కీలక సూచనలు

**నల్గొండ టౌన్ మార్చి 30 /వార్త వేదిక సూర్య/**
నల్గొండ పట్టణంలోని IOCL, HPCL, మరియు ధీూజా గ్యాస్ కంపెనీల తరుపున జిల్లా LPG అసోసియేషన్ సంయుక్తంగా వినియోగదారులకు పలు కీలక సూచనలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా న్యూ+ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పగిడి గోవర్ధన్ రెడ్డి మరియు ధీూజా ప్రతినిధి కొలను దామోదర్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు.

**సరఫరాపై ఆందోళన వద్దు**

ప్రస్తుతం వంటగ్యాస్ సరఫరా గణనీయంగా మెరుగుపడింది. త్వరలోనే సరఫరా పూర్తిగా సాధారణ స్థితికి చేరుకుంటుంది. కావున, వినియోగదారులు ఆందోళన చెంది అవసరం లేకున్నా ముందస్తుగా గ్యాస్ బుకింగ్ చేయవద్దని కోరారు. గ్యాస్ బుకింగ్ చేసుకున్న సీనియారిటీ (వరుస క్రమం) ప్రకారమే సిలిండర్ల పంపిణీ జరుగుతుందని స్పష్టం చేశారు.

**డెలివరీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

నాణ్యత పరిశీలన: గ్యాస్ సిలిండర్ డెలివరీ తీసుకునే సమయంలో సిలిండర్ సీలు, బరువు మరియు ఎటువంటి లీకేజీలు లేవని నిర్ధారించుకున్న తర్వాతే తీసుకోవాలి.

అదనపు వసూళ్లు: డెలివరీ బాయ్స్ ఎవరైనా నిర్ణీత ధర కంటే అదనపు డబ్బులు అడిగితే వెంటనే సంబంధిత గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యానికి ఫిర్యాదు చేయాలి.

న్యూ/ణూజ: సిలిండర్ సరైన వినియోగదారునికే చేరిందని నిర్ధారించుకోవడానికి, మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే న్యూ/ణూజ ని డెలివరీ బాయ్‌కు తెలియజేసి సహకరించాలి.

**దుర్వినియోగాన్ని అరికట్టండి**

గృహ అవసరాల కోసం ఇచ్చే సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను హోటళ్లు, హాస్టళ్లు లేదా ఇతర వాణిజ్య అవసరాలకు ఉపయోగించడం చట్టరీత్యా నేరం. ఎవరైనా డొమెస్టిక్ సిలిండర్లను వాణిజ్యపరంగా వాడుతున్నట్లు గమనిస్తే, వెంటనే పౌరసరఫరాల శాఖ అధికారులకు లేదా గ్యాస్ ఏజెన్సీకి సమాచారం అందించాలని కోరారు.

**రికార్డుల నవీకరణ (E-KYC)**

వినియోగదారులు తమ గ్యాస్ కనెక్షన్ రికార్డులలో ఇంటి చిరునామా, ఫోన్ నంబర్ సరిగ్గా ఉన్నాయో లేదో సరిచూసుకోవాలి. మార్పులు ఉంటే వెంటనే ఏజెన్సీని సంప్రదించాలి.

అలాగే, ఇంకా జు-ఖ్జ పూర్తి చేయని వారు తక్షణమే తమ ఆధార్ కార్డుతో గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.

## Immitrics అబ్రాడ్ కన్సల్టెన్సీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**దేవరకొండ మహర్షి 30 (వార్త వేదిక సూర్య ):-**
దేవరకొండ నియోజకవర్గం, గుడిపల్లి మండలం, భీమనపల్లి గ్రామ సర్పంచ్ కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఱఎఙతీఱషం ఫారిన్ కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ కసిరెడ్డి జయంత్ రెడ్డి 6వ నూతన బ్రాంచ్ ను ఈరోజు హైదరాబాద్ వనస్థలిపురంలో ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీలాంటి యువకులు నేటి యువతకు మార్గనిర్దేశకులుగా వుండాలని విద్యావంతులైన యువతకు ఉపాధి కల్పిస్తూ విదేశాలలో విద్య ఉపాధికి మీవంతుగా కృషి చేస్తున్నందుకు ఱఎవ్తీఱషం అధినేత జయంత్ రెడ్డి గారిని అభినందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అపోలో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారు, రాజేష్ , చింతపల్లి మాజీ ఎంపీపీ పవన్ దొంతినేని వెంకటేశ్వర రావు సర్పంచులు రామావత్ శ్రీను , తంగిరాల కృష్ణ కుమార్ , మాజీ సర్పంచులు శీలం శేఖర్ రెడ్డి గారు, మాజీ ఎంపీటీసీ లింగయ్య , యువజన కాంగ్రెస్ గుడిపల్లి మండలం అధ్యక్షులు బాలకృష్ణ చౌహాన్ ఉపాధ్యక్షులు ఒళ్ళంగొండ నరేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పలు కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ మార్చి 30 (వార్త వేదిక సూర్య):-**
నేరడుగొమ్ము గ్రామానికి బుడిగపాక యల్లమ్మ,బుడిగపాక దశరథం లు ఇటీవల మరణించారు. వారి కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. వారి చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ. యల్లమ్మ, దశరథం ల ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ న్యూజూ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య అరెకంటి రాములు, పల్స వెంకటయ్య, సాయన్న తదితరులు పాల్గొన్నారు

# రాములు మృతి బాధాకరం

### -బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ మార్చి 30 (వార్త వేదిక సూర్య ):-**
నేరడుగొమ్ము గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అరెకంటి విజయ్ తండ్రి అరెకంటి రాములు మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం నేరడుగొమ్ము గ్రామంలో రాములు మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాములు ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. రాములు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ పిఎసిఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య,అరెకంటి రాములు, పల్స వెంకటయ్య, సాయన్న, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు



## ఓటర్ లిస్ట్‌పై కలెక్టర్ కార్యాలయంలో కీలక సమావేశం

### అన్ని పార్టీల నాయకులతో చర్చ -- ఏప్రిల్ తొలి వారంలో వెరిఫికేషన్ ప్రక్రియ



**మైలర్ దేవ్ పల్లి,మర్చి 30 ( వార్త వేదిక సూర్య ) :**
కొంగర కలాన్‌లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాల యంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మరియు అడిషనల్ కలెక్టర్ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ఓటర్ లిస్ట్‌పై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కీలక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాజీ మంత్రి, రాష్ట్ర బీజేపీ నాయకుడు మర్రి శశిధర్ రెడ్డి, జిల్లా ఎలక్టోరల్ ఇంచార్జ్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, భరద్వాజ, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఏప్రిల్ మొదటి వారంలో బీఎల్‌ఓలు మరియు బీఎల్‌ఏలతో కలిసి ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఓటర్ లిస్ట్‌లో ఖచ్చితత్వం, పారదర్శకత కోసం అన్ని పార్టీల సహకారం అవసరమని సూచించారు. ఈ సమావేశం ద్వారా ఎన్నికల ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలపై చర్చించి, సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు

## నార్సింగిలో ఘనంగా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభం

### 14-15 ఏళ్ల బాలికలకు టీకాలు

### 14 ఏళ్లు పూర్తి చేసుకుని, 15 ఏళ్ల లోపు ఉన్న బాలికలు ఈ వ్యాక్సినేషన్‌కు అర్హులు.

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 30 ( వార్త వేదిక సూర్య ) :**



మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం సోమవారం నార్సింగి గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ఘనంగా ప్రారంభమైంది. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్ పర్యవేక్షణలో, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు అశోక్ యాదవ్, ఉషారాణి హాజరై, టీకా వేయించుకోవడానికి వచ్చిన బాలికలకు ధైర్యం చెప్పారు. వ్యాక్సినేషన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ.. ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలకు ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు.వైద్యాధికారులు మాట్లాడుతూ, బాలికల భవిష్యత్తు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా టీకా వేయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ పద్మ, ఎంఫిహెచ్ఓ సల్మాన్, హెల్త్ సూపర్వైజర్ లక్ష్మి, ఫార్మసీ ఆఫీసర్ శంకర్, నర్సింగ్ ఆఫీసర్లు, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు, డిఇఓ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ ప్రవేశం, వివాహ రెస్పెషన్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ మార్చి 30 (వార్త వేదిక సూర్య):-**





దేవరకొండ మండలం మంగలోనిబావి గ్రామంలో జరిగిన నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో, నేరడుగొమ్ము మండలం గుర్రపు తండాలో జరిగిన వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు

# ఏప్రిల్ ఒకటి నుండి ఈ- ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్లను నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, మార్చి 30 (వార్తా వేదిక సూర్య )

ఏప్రిల్ ఒకటి నుండి ఈ- ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్లను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ ఆదేశించారు. ఈ- ఆఫీస్ ద్వారా ఫైళ్ళ నిర్వహణ విషయమై ఇదివరకే జిల్లా అధికారులు, వారి సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. అందువల్ల జిల్లా అధికారులందరూ ఈ- ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్ళ నిర్వహణ కు సంసిద్ధం కావాలని ఆయన కోరారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించి అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా ఏప్రిల్ 2 న గ్రామసభలు నిర్వహించాలని, అలాగే మున్సిపాలిటీలలో మున్సిపల్ వార్డు సభలు నిర్వహించాలని, ప్రభుత్వం జారీ చేసే సూచనల ప్రకారం గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని చెప్పారు. ఇదివరకు ఆదేశించినట్లు వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధి దారుల వివరాలను గ్రామసభలలో చదివి వినిపించాలని, గ్రామసభల్లో ప్రజలకు అర్థమయ్యే విధంగా ఫోటోలు, వీడియోలతో ప్రజెంటేషన్ ఇవ్వాలని, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమావేశాల మినిట్స్‌ను సక్రమంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రజా పాలన పరిధిలోకి రాని పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను ఉదాహరణకు వివిధ సంక్షేమ శాఖల ద్వారా విద్యార్థులు పొందిన ఉపకార వేతనాల లబ్ధి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి, 6 గ్యారంటీ ల ద్వారా పొందిన లబ్ధి అలాగే ధరణి కింద తిరుమలగిరి సాగర్ మండలాన్ని, భూభారతి కింద దేవరకొండ మండలంలో తీసుకున్న పైలెట్ ప్రాజెక్టును, కనగల్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద సోలార్ రూఫ్ టాప్ ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల వివరాలను సైతం ప్రజలకు తెలియజేయాలని, అందువల్ల గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా వారీగా రూపొందించి వెంటనే సిపిఓ కు సమర్పించాలని ఆదేశించారు. అలాగే ఈ- వేస్ట్ నిర్వహణ వివరాలు ఇవ్వాలన్నారు. పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి పెండెన్సీ ని తగ్గించాలన్నారు. రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభమైన దృష్ట్యా రానున్న రెండున్నర నెలలు అత్యంత కీలకమని, అలాగే జూన్ వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక, జనగణన, ధాన్యం కొనుగోలు, వంటి ముఖ్యమైన పథకాలను అమలు చేయాల్సి ఉందని, జిల్లా అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, అత్యవసరమైతే తప్ప, ఎవరికి సెలవులు ఉండవని స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు వారి మండలాలలో టెన్త్ పూర్తిచేసిన విద్యార్థులు ఎట్టి పరిస్థితులలో ఖాళీగా ఉండరాదని, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్ వంటి కోర్సుల్లో తప్పనిసరిగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు చదువు మధ్యలో నిలిపి పెళ్లిళ్ల వైపు వెళ్లకుండా ప్రోత్సహించాలని చెప్పారు.



ధాన్యం కొనుగోలు సమయంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని, డీఆర్‌డీఏ, మెప్మా తదితర శాఖలు ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు రాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ,

అన్ని శాఖలలో పెండింగ్లో ఉన్న ఫైల్స్ వెంటనే క్లియర్ చేయాలని అన్నారు. అనంతరం మార్కెటింగ్ శాఖ ద్వారా 2025 -2026 రబీ ధాన్యం కొనుగోలుపై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.జిల్లా ముస్లిం ఉద్యోగుల టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. 27 వ జాతీయ సీనియర్ చెవిటి క్రీడల ఛాంపియన్షిప్ పోటీలలో మెడల్స్ పొందిన జిల్లా క్రీడాకారులను కలెక్టర్ అభినందించారు. కాగా సోమవారం నాటి ప్రజావాణికి మొత్తం 126 ఫిర్యాదులు రాగా,రెవెన్యూ శాఖకు 69,ఇతర శాఖలకు 57 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్



రెడ్డి , చండూర్ ఆర్డిఓ శ్రీదేవి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,జిల్లా అధికారులు హాజరయ్యారు.



# తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్

నల్లగొండ బ్యూరో, మార్చి 30 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్గా బాధ్యతలు చేపట్టిన శివ్ ప్రతాప్ శుక్లా ని లోక్ భవన్ లో నల్గొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ గోలి అమరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,బొకే తో సత్కరించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ గోలి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ ..గవర్నర్ కి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో చేపడుతున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు. కోవిడ్ లో చేసిన సేవలు. యూత్ వాలంటీర్స్ సేవలను. బ్లడ్ క్యాంప్స్. మహాప్రస్థానం వెహికల్. పేదలకు తక్కువ ధరలోనే జనరిక్ మందులు తదితర సేవల గురించి గవర్నర్ కి వివరించడం జరిగిందన్నారు. జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన ఆదివాసులు (ట్రైబల్ ఏరియా) ఉన్నటువంటి దేవరకొండ డివిజన్ ని పర్యటించవలసిందిగా గవర్నర్ ను ఆహ్వానించారు. గవర్నర్ స్పందిస్తూ తప్పకుండా దేవరకొండ ప్రాంతాన్ని పర్యటిస్తానని. జిల్లా రెడ్ క్రాస్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని. త్వరలోనే జిల్లా రెడ్ క్రాస్ సొసైటీని సందర్శిస్తానని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న యూత్ వాలంటీర్స్ సేవలను ఉపయోగించుకోవాలని. పలు సూచనలు, సలహాలు చేస్తూ సంతోషం వ్యక్తం చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# విలాసవంతమైన జీవనానికి సరికొత్త నిర్వచనం "నేచర్ సిటీ"

## మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ బలీఖ్ అహ్మద్

నల్లగొండ బ్యూరో, మార్చి 30 (వార్తా వేదిక సూర్య )




నల్లగొండ లోని మేల్ల దుప్పలపల్లి రోడ్డు లో ఉన్న "నేచర్ సిటీ" ప్రారంభం తో విలాసవంతమైన జీవనానికి సరికొత్త నిర్వచనం ఇవ్వనున్నామని మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ బలీఖ్ అహ్మద్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రియల్ ఎస్టేట్ రంగంలో తమ శ్రేష్ఠమైన వారసత్వాన్ని కొనసాగిస్తూ,ఎఫ్ఎమ్ గ్రూప్, వశిష్ట గ్రూప్ తో కలిసి తమ సరికొత్త ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్ అయిన 'నేచర్ సిటీ'ని అధికారికంగా ప్రారంభించడం జరిగిందన్నారు. మాస్టర్-ప్లాన్ తో నిర్మించిన ఈ ప్రాజెక్ట్, పర్యావరణ హితమైన ప్రశాంతత, ఆధునిక విలాసాల సమ్మేళనాన్ని అందిస్తూ, ఈ ప్రాంతానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గుమ్మల మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆమంచి రామలింగం, బండారు ప్రసాద్, వంగాల అనిల్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ పట్టణంలో ఏడవ వార్డు అభివృద్ధి నా యొక్క లక్ష్యం : కౌన్సిలర్ సాయి చంద్ర గౌడ్

దేవరకొండ మార్చి 30 ( వార్త వేదిక సూర్య):-





సోమవారం రోజు దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డ్‌లో, పంట లక్ష్మమ్మ గుడి వెనుక భాగంలో మోరి క్లీనింగ్ కార్యక్రమం విస్తృతంగా పనులను నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి 7వ వార్డ్ కౌన్సిలర్ హన్మంతు సాయి చంద్ర గౌడ్ ఆధ్వర్యం పనులను నిర్వహించడం జరిగినది. పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త, మురుగు నీటి సమస్యలను తొలగించి, కాలనీలో పరిశుభ్రతను మెరుగుపరచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా చేపట్టబడింది. కౌన్సిలర్ మాట్లాడుతూ, శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేసి మోరులను శుభ్రపరిచారు. కాలనీ వాసులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని తమ బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా కాలనీలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొనడంతో పాటు, దోమలు మరియు వ్యాధుల వ్యాప్తి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# నాసిరకం మట్టితో రింగు రోడ్డు నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని... జిల్లా కలెక్టర్ వినతి



## చెరువుల్లో బంక మట్టిని తరలిస్తే.. భూగర్భ జలాలు తగ్గుతాయని ఆవేదన

నల్లగొండ బ్యూరో, మార్చి 30 (వార్తా వేదిక సూర్య )



నల్గొండ పట్టణ శివారు ప్రాంతం నుండి నూతనంగా నిర్మాణం చేపడుతున్న రింగు రోడ్డుకు నాసిరకం మట్టి,కంకర వాడుతున్న కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ. బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపడుతున్న రింగు రోడ్డుకు సంబంధించి చుట్టూ ఉన్న చెరువులు, కుంటల నుండి మట్టిని అక్రమంగా తొవ్వకొచ్చి, నాణ్యత లేని మట్టితో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు అని అన్నారు. చెరువులకు ,కుంటలకు మట్టిని తరలించడానికి ఎలాంటి అనుమతులు కూడా లేవని తెలిపారు.ఈ విధంగా చెరువుల్లో బంక మట్టిని అక్రమంగా తరలిస్తే వర్షాలకు వచ్చి చెరువులో చేరినటువంటి నీరు వెంటనే ఇంకిపోయే అవకాశాలు ఉంటాయి. ఎందుకనగా పై పొర బంకమట్టితో ఉన్నట్లయితే నీరు ఎక్కువగా ఇంకిపోవడానికి అవకాశాలు ఉండవు మరి ఆ విధంగా బంక మట్టిని తరలించిన మొరం తేలి చెరువులో ఎన్ని నీళ్లు చేరిన. నెల లో వెంటనే ఇంకిపోవడం వల్ల త్రాగు, సాగునీటి వసతికి అనేక ఇబ్బందులు అవుతాయని. రాబోయే రోజుల్లో భావితరాలకు మనం సరైన నీటి వనరులను అందించలేక పోతామని అన్నారు.ఈ విధంగా పాల్పడుతున్నటువంటి వ్యక్తుల పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది అని ఆయన తెలిపారు.



# యువత స్వయం శక్తితో ఎదగాలి

## -బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ మార్చి 30 (వార్త వేదిక సూర్య):-



యువత స్వయం శక్తితో ఎదగాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం కొండమల్లెపల్లి పట్టణంలో నూతనంగా శ్రీ హనుమాన్ మెడికల్ ఏజెన్సీ నీ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన మందులు అందించాలని ఆయన కోరారు.-యువత అన్ని రంగాలలో రాణించాలి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు అధ్యక్షులు కేసానీ లింగా రెడ్డి, మారం రవీందర్ రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షులు,చెన్నారం సర్పంచ్ రమావత్ తులసిరామ్, రావుల వెంకటయ్య, నేనావత్ శంకర్,సురేష్, తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

దేవరకొండ మార్చి 30 ( వార్త వేదిక సూర్య):-

విద్యార్థి నిరుద్యోగుల గొంతు నొక్కడం ప్రజాస్వామ్య విరుద్ధం - అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని వినోద్ నాయక్ (ఓయూ ) విద్యార్థుల మరియు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి యత్నించిన నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈరోజు అసెంబ్లీ ముట్టడి పిలుపులో భాగంగా నిరుద్యోగుల జేఏసీ , జనసేన విద్యార్థి విభాగం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం. ఈ సందర్భంగా వినోద్ నాయక్ (ఓయూ ) మాట్లాడుతూ.. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడం మానేసి, విద్యార్థి, నిరుద్యోగుల ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలని చూడటం దుర్మార్గం. ఎన్ని అరెస్టులు చేసినా ఎన్ని నిర్బంధాలు విధించినా విద్యార్థి మరియు నిరుద్యోగ లోకం పక్షాన మా పోరాటం ఆగదు. తక్షణమే అరెస్టయిన నాయకులందరినీ విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు.




# అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు

**-ఎన్నికల ముందు నమ్మించి, తీరా గద్దెనెక్కాక నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**-వయోపరిమితి 46 నుంచి 34కి తగ్గించి, నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆటలు ఆడుతున్న రేవంత్ సర్కార్**

**-బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు**



**బొడ్డుపల్లి కృష్ణ**

దేవరకొండ మార్చి 30 ( వార్త వేదిక సూర్య):-

అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు.సోమవారం నిరుద్యోగుల అసెంబ్లీ ముట్టడి సందర్భంగా ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులను ఎన్నికల ముందు నమ్మించి, తీరా గద్దెనెక్కాక నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.వయోపరిమితి 46 నుంచి 34కి తగ్గించి, నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆటలు ఆడుతున్న రేవంత్ సర్కార్ అని ఆయన అన్నారు.తొలి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ అని ఆయన అడిగారు.బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ లేదు, రూ. 4,000 నిరుద్యోగ భృతి ఏమైంది అని ఆయన అన్నారు.బడ్జెట్‌లో 'జాబ్ క్యాలెండర్' ఊసే లేదు అని ఆయన తెలిపారు. బడ్జెట్ లో 2 లక్షల ఉద్యోగాల ప్రస్తావన లేకపోవడం విచారకరం అని ఆయన అన్నారు.ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీలు 420 హామీ అమలు చేయాలి అని డిమాండ్ చేశారు

# "సమాన విద్యా, సామాజిక న్యాయం కోసం" తెలంగాణ విద్యా కమిషన్ చేసిన సిఫారాసులను అమలు చేయాలి

### మాజీ శాసన మండలి సభ్యులు అల్లుబెల్లి నర్సిరెడ్డి

నల్లగొండ బ్యూరో, మార్చి 30 (వార్తా వేదిక సూర్య )

అఖిల భారత్ బాలల హక్కుల పరిరక్షణ వేదిక (సి ఆర్ పి ఎఫ్) ఆధ్వర్యంలో పట్టణం లోని రెన్సీ రెస్టారెంట్ లో "సమాన విద్యా, సామాజిక న్యాయం కోసం" తెలంగాణ విద్యా కమిషన్ చేసిన సిఫారాసులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ శాసన మండలి సభ్యులు అల్లుబెల్లి నర్సిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. విద్యా కమిషన్ విద్యా పై ఇచ్చినటువంటి సిపారాసులలో స్వాగతించాల్సిన అంశాలు ఉన్నాయని. దీనిని ప్రభుత్వము ఆమోదించి. తక్షణమే అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ కమిషన్ ఇచ్చినటువంటి సిఫారసులను అన్ని ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వాల్సినటువంటి సందర్భం. ప్రభుత్వ బడులలో రోజు రోజు కు దిగజారుతున్న సంఖ్యా, విద్యా ప్రమాణం మెరుగుపడాలంటే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ మోడల్స్ రాష్ట్రమంతా తీసుకురావడానికి ప్రభుత్వాన్ని ప్రజలు డిమాండ్ చేయాలన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్నటువంటి ఎం. వి ఫౌండేషన్ కన్వీనర్ రేగటి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత విద్యా పరిస్థితుల కనుగుణంగా విద్యా కమిషన్ పొందుపరిచినటువంటి



అంశాలు, పిల్లల కు ముఖ్యమైనవి గా ఉన్నాయని వాటిని అమలు చేయడానికి అన్ని వర్గాల ప్రజల, సమూహాలను కమిషన్ సంప్రదింపులు జరిపి సమాన విద్య, సామాజిక న్యాయం చేకూరేలా సిఫారసులు చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, యం. వి. ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ రేగటి వెంకటరెడ్డి, సిఆర్పిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ గంజి వేణుగోపాల్, సమన్వయకర్త ఏర్ర శివరాజు, రాష్ట్ర కో. కన్వనర్స్ శ్రీనివాస్, జంపాల వెంకటేశ్వర్లు, జిల్లా శాంసంన్, యాదయ్య, పెద్దయ్య, కరుణాకర్, క్రిష్టపర్, పురుషోత్తం, శోభారాణి, విజయలక్ష్మి, లలిత, వినోద పాల్గొన్నారు.



# నల్గొండ డిపో వద్ద కార్మికులు భారీ నిరసన

నల్లగొండ బ్యూరో, మార్చి 30 (వార్తా వేదిక సూర్య )

టీజీఎస్ఆర్టీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్గొండ డిపో వద్ద సోమవారం కార్మికులు భారీ నిరసన చేపట్టారు. సంస్థలో ప్రైవేటు విద్యుత్తు బస్సుల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ 'గో బ్యాక్ ఈవీ బసెస్' అంటూ నినదించారు. ఈ సందర్భంగా కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో తమ నిరసనను వ్యక్తం చేశారు.

జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ప్రభుత్వమే సొంతంగా విద్యుత్తు బస్సులను కొనుగోలు చేసి, సంస్థ సిబ్బందితోనే నడపాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఆపరేటర్లకు అప్పగించడం వల్ల కొత్త నియామకాలు ఆగిపోయి, సంస్థ నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. సమ్మె నోటీసు దృష్ట్యా, రాబోయే పోరాటాల్లో కార్మికులందరూ ఐక్యంగా పాల్గొని హక్కులను సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డిపో స్థాయి జేఏసీ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీ నుంచి ఇద్దరు నాయకులు సస్పెండ్

భూదాన్ పోచంపల్లి, మార్చి 30 (వార్త వేదిక సూర్య)

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న భారత వాసుదేవ్,మచ్చ శేఖర్ ఇద్దరు కాంగ్రెస్ నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్ తెలిపారు. సోమవారం పట్టణ కేంద్రంలోని టూరిజం పార్క్ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బి ఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కై, ఆ పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం కాంగ్రెస్ అని చెప్పుకునే నాయకులను పార్టీ నుంచి క్రియాశీలక సభ్యత్వాన్ని తొలగిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కొన్ని వార్డుల్లో కొందరు పార్టీకి పని చేయకపోవడం పార్టీకి నష్టం కలిగించిన వారి గురించి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పార్టీకి నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పార్టీ అధిష్టానం మేరకు వారిని శాశ్వత కాలంగా సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్, కౌన్సిలర్లు సురపల్లి రాధిక రమేష్, జింకల లావణ్య యాదగిరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్రి నరసింహారెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కొట్టం కరుణాకర్ రెడ్డి , నాయకులు గునిగంటి రమేష్ గౌడ్, తడక గౌరీ శంకర్ , వనం వెంకటేశం , బాతుక శంకర్, గంజి గణేష్ , కుడికాల రామ్ నరసింహ , నల్ల నాగేష్, గుని గంటి వెంకటేష్ , కుక్క స్వామి , కీర్తి సంజీవ, మహేష్, ముప్పిడి శ్రీనివాస్, వలందాస్ ప్రవీణ్, మెరుగు శశికళ,ఎర్ర నీలమ్మ ,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### -- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్

నల్గొండ టౌన్ మార్చి 30 /వార్తా వేదిక సూర్య/

" అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణ కేంద్రంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నల్గొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించే ఉద్దేశంతో "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా నల్లగొండ పట్టణ కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణ మరియు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలు మరియు వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రతి వాహనదారు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించేందుకు పోలీస్ కళాబృందం మరియు చిన్నారుల నృత్యం ద్వారా ప్రత్యేక అవగాహన ప్రదర్శన నిర్వహించారు. యమధర్మరాజు వేషధారణలో కళాకారులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలియజేశారు. వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. ఈ ప్రదర్శనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎస్పీ మాట్లాడుతూ, యువత అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలకు రోడ్డు భద్రతపై సరైన మార్గదర్శకత్వం ఇవ్వాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా శిక్షార్హమని, అలాంటి చర్యలపై పోలీసులు కఠిన చర్యలు



తీసుకుంటారని హెచ్చరించారు.

అదేవిధంగా, వాహనదారులు తమ వాహన పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. రాబోయే రోజుల్లో పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామీణ ప్రాంతాల్లో కూడా రోడ్డు భద్రతపై మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి, ఎస్బి సిఐ రాము, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య, ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ కరుణాకర్, ఎస్సైలు, పోలీస్ కళాబృందం సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు మరియు ఇతర వాహనదారులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పై ఆంక్షలు విధించడాన్ని వ్యతిరేకిస్తున్నాం

### వెంటనే ప్రభుత్వం ఆ బిల్లును వెనక్కి తీసుకోవాలి

### ఇడం కైలాసం బిఆర్ఎస్ నాయకులు

గట్టుప్పల.మార్చి 30.వార్త వేదిక సూర్య:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లకే బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ పై నెగ్గలేక తాము చేస్తున్న పొరపాట్లను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో బిఆర్ఎస్ సోషల్ మీడియా ఎండ కడుతున్న సందర్భంలో పరువు పోతుందని తట్టుకోలేక ఈరోజు సోషల్ మీడియా పై అంశాలు విధించడానికి పూర్తిగా ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ గట్టుప్పల మండల కన్వీనర్ ఇడం కైలాసం అన్నారు.

పరిపాలన చేతకాక మీడియా చేతులు కట్టేస్తే అంతకంతకు ఎక్కువ కష్టపడి పని చేస్తామని ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. మీ పాలలో కూలగొట్టుడు కబ్జాలు చేసుడు తప్ప అభివృద్ధిపై దృష్టి లేదన్నారు. సాధ్యం కాదని తెలిసి 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేక ప్రజల్లోకి వెళ్లలేక ప్రతిపక్షాలకు సమాధానమివ్వలేక రెచ్చగొట్టడు బూతు మాటలు మాట్లాడడం చేస్తున్నారని ఇది అసహనానికి గుర్తని తెలియజేశారు. ఇకనైనా కెసిఆర్ గారు చెప్పినట్టు చిన్న వయసులో అవకాశం వచ్చింది మంచి పరిపాలన అందించి తెలంగాణని ముందుకు తీసుకుపోవాలని పేర్కొన్నారు సోషల్ మీడియాపై ఆంక్షలు విధించే బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విమానంలో కలకలం...

### గాల్లో ఉండగా డోర్ తెరిచేందుకు ప్రయత్నించిన ప్రయాణికుడు!

బెంగళూరు, వార్త వేదిక సూర్య:



బెంగళూరు నుంచి వారణాసి వెళ్తున్న ఇండిగో విమానంలో ఓ ప్రయాణికుడు సృష్టించిన కలకలంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. విమానం గాల్లో ఉండగా ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్‌ను తెరిచేందుకు అతడు రెండుసార్లు ప్రయత్నించాడు. దీంతో అప్రమత్తమైన పైలట్, ల్యాండింగ్‌ను రద్దు చేసుకుని విమానాన్ని తిరిగి గాల్లోకి తీసుకెళ్లాల్సి వచ్చింది. అనంతరం విమానం సురక్షితంగా ల్యాండ్ అవ్వగా, నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

వివరాల్లోకి వెళితే.. బెంగళూరు నుంచి ఇండిగో విమానం (6ఇ 185) వారణాసికి బయలుదేరగా, ఉత్తరప్రదేశ్‌లోని మౌ జిల్లాకు చెందిన మహ్మద్ అద్నాన్ (22) అనే ప్రయాణికుడు విమానం గాల్లో ఉండగా మొదటిసారి ఎమర్జెన్సీ డోర్ తెరిచేందుకు ప్రయత్నించాడు. ఇది గమనించిన విమాన సిబ్బంది అతడిని హెచ్చరించి, సీటు మార్చారు.

అయితే, విమానం వారణాసిలో ల్యాండ్ అయ్యేందుకు సిద్ధమవుతున్న సమయంలో అద్నాన్ మరోసారి అదే ప్రయత్నం చేశాడు. దీంతో సిబ్బంది వెంటనే పైలట్‌కు సమాచారం అందించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా పైలట్ వెంటనే ల్యాండింగ్‌ను నిలిపివేసి, "గో-అరౌండ్" ప్రక్రియను చేపట్టారు. కొద్దిసేపటి తర్వాత విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది.

అనంతరం అద్నాన్‌ను సీఐఎస్ఎఫ్ సిబ్బందికి అప్పగించగా, వారు ఫూల్‌పూర్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు నిందితుడిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 125 కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. విచారణలో అద్నాన్ పొంతనలేని సమాధానాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. తనకు దెయ్యం పట్టినట్లు ప్రవర్తించానని, ఆ సమయంలో ఏం చేశానో గుర్తులేదని చెప్పినట్లు సమాచారం. ఈ ఘటనపై యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్), ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) అధికారులు కూడా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా:



### - సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

### - ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా

చౌటుప్పల్: వార్త వేదిక సూర్య:

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ. 5లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జువ్వి నర్సింహ్మా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి నిలిచిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతోనే గ్రామాల్లో అభివృద్ధి పుంజుకుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడుగుజాడల్లో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పక్కీరు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు సామిడి సంధ్య, ఐతరాజు శారద లింగస్వామి, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, గునుగంటి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, మాజీ ఉప సర్పంచ్ లు బత్తుల శ్రీహరి, కొంతం బుచ్చిరెడ్డి, గ్రామస్తులు ఊదరి లింగయ్య, దాసర్ల లింగయ్య, పగిళ్ళ అమర్ నాద్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ శిబిరం--2026 నిర్వహణ



మహేశ్వరం, మార్చి 30వార్త వేదిక సూర్య:


మహేశ్వరం మండలంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ శిబిరం--2026ను ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరం ద్వారా పార్టీ శ్రేణులకు సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతంపై ప్రత్యేక శిక్షణ అందించారు.

శిబిరానికి ఇంచార్జ్‌గా ఆయిల యాదయ్య గౌడ్ వ్యవహరించగా, కో-ఇంచార్జ్‌లుగా పొతల్లో సుదర్శన్ యాదవ్, కుండేకుమార్, మండల అధ్యక్షుడు తెలుగామల్ల యాదిష్ బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బసవ పాపాయి గౌడ్, మిద్దె సుదర్శన్ రెడ్డి, కుండేవెంకటేష్, అంజయ్య, సిహెచ్ యాదయ్య, దేశనాయక్ పాల్గొన్నారు.

ఈ శిక్షణా శిబిరంలో మండల స్థాయి నాయకులతో పాటు బూత్ అధ్యక్షులు, ఇతర కీలక కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై శిక్షణ పొందారు. పార్టీ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి ఆలోచనలపై, ముఖ్యంగా ఏకాత్మ మానవతావాదం మరియు అంత్యోదయ సిద్ధాంతాలపై నాయకులు కార్యకర్తలకు అవగాహన కల్పించారు.

అలాగే బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానాలపై కూడా వివరించారు. ఈ శిబిరం ద్వారా మహేశ్వరం మండలంలో బిజెపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నిండినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

# ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా నామ లక్ష్మీనారాయణ వేముల సదానంద్





ఖమ్మం : వార్త వేదిక సూర్య:

ఖమ్మం నగరంలో జరిగిన ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా 12వ మహాసభల్లో ప్రతినిధులు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా నామ లక్ష్మీనారాయణ వేముల సదానంద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా ఆఫీస్ బేరర్స్ గా ఏ ఎస్ కుమార్, మోటమర్రి జగన్మోహన్రావు, నందిగామ కృష్ణ మార్తి కొండలరావు, నోముల పుల్లయ్య, ఏ సనందరావు, కుందనపల్లి నరేందర్, వంకాయల చరణ్, షేక్ ఇమామ్ లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

జిల్లా కమిటీ సభ్యులుగా దేగల వెంకటేశ్వర్లు, గుండమల్ల ఉపేందర్,కండెసత్యం,రజిని, కృష్ణవేణి,కంకణాల గోపాలరావు, డి పాపా చారి ఏ లింగయ్య బి జ్యోతి వీరబాబు కె ఉపేందర్ ఏ వెంకటేష్ కాటయ్య గాదె వెంకటేశ్వర్లు సువార్త చెరుకుమల్లి వెంకటేశ్వర్లు వి మల్లయ్య ఇమామ్ తదితరులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోగా మిగతా కొన్ని కోఆప్షన్ ఉంచడం జరిగింది.

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 900 ఓట్లకు పైగా మెజారిటీ వచ్చిన ముదిగొండ గ్రామ సర్పంచ్ కె ఉపేందర్ ప్రజానాట్యమండలి ఉద్యమంలో పని చేస్తూ విజయాన్ని సాధించడం పట్ల అభినందిస్తూ మహాసభలో వారికి అభినందన గా కళాకారుల కండువాను కప్పి రైతు సంఘం రాష్ట్ర నేత నున్న నాగేశ్వరరావు ప్రజానాట్యమండలి సీనియర్ నేత దేవేంద్ర రౌతు రవి మరియు రాష్ట్ర జిల్లా నాయకత్వం శుభాకాంక్షలు తెలిపారు

## ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి




మోత్కూరు, మార్చి 30 (వార్త వేదిక సూర్య ): ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బోడ ఎల్లమ్మ,నవ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం నాడు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండల ఆశ వర్కర్ల సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ప్రతినెల 1వ తేదీన గతంలో లాగానే వేతనం ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆశాలకు ప్రవేశపెట్టిన 18 వేల రూపాయలు ఫిక్స్ డ్ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆకాల మృతి చెందిన ఆశా కుటుంబాలకు 50 వేల రూపాయలు ఖర్చుల క్రింద తక్షణ సహాయం అందించాలని, అదేవిధంగా వారి కుటుంబాల నుంచి అర్హత కలిగిన వారికి ఉద్యోగం కల్పించాలని, ఆశాలకు వారానికి ఒకరోజు క్రమం తప్పకుండా సెలవు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆశాలకు వర్తింపచేయాలని, కొత్తగా ఆశాలను నియమించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలకు అదరపు పారితోషకం ఇవ్వాలని, ఎగ్జామ్ ఎలక్షన్ విధులకు సంబంధించిన ఆశాలకు అదనపు పారితోషికం ఇవ్వాలన్నారు. అర్హత కలిగిన ఆశాలకు ఏఎన్ఎం, జి.ఎన్.ఎమ్ పోస్టులకు ప్రమోషన్ గా ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం కోశాధికారి బైరు జ్యోతి, మండల నాయకులు బోడ కరుణ,లలిత, ఎస్.కె రహీంబీ, రేణుక,నవ్య,ఎస్కే ఫాతిమా, మల్లమ్మ ,ఉష, పటూరి భాగ్య, మన్నె కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా మోత్కూరును ప్రకటించాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి**




మోత్కూరు, మార్చి 30 (వార్త వేదిక సూర్య) :మోత్కూరు గుండాల, ఆత్మకూరు (ఎం) అడ్డగూడూరు, మోట కొండూర్ మండలాలను కలిపి మోత్కూరును అసెంబ్లీ నియోజక వర్గంగా ప్రకటించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి పిలుపునిచ్చారు. సోమవారం మోత్కూరు సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో మోత్కూరు తాలూకా కేంద్రంగా పంచాయతీ సమితిగా, మేజర్ గ్రామ పంచాయితీగా కొనసాగి ప్రస్తుతం మున్సిపాలిటీ కొనసాగుతుందన్నారు. గుండాల, అడ్డగూడూరు, ఆత్మకూరు మండలాలకు కేంద్రంగా ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉందని, అగ్నిమాపక కేంద్రం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేట్ డిగ్రీ కళాశాల ,గురుకుల పాఠశాలలు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్ళు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కస్తూరిబా బాలికల పాఠశాలతో పాటు, వివిధ ప్రభుత్వ డివిజన్ శాఖలతో మూడు మండలాలకు కేంద్రంగా ఉన్న మోత్కూరును నియోజకవర్గంగా ప్రకటించే వరకు రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ముక్త కంఠంతో గొంతెత్తాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆయన వెంట సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు , మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య లు ఉన్నారు.

## సమస్యలను పరిష్కరించేదాకా పోరుబాట



మోత్కూరు , (అడ్డగూడూరు) మార్చి 30 (వార్తా వేదిక సూర్య ): ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించే దాకా పోరాటం కొనసాగిస్తామని ఆ సంఘం మండల కార్యదర్శి ఎడ్ల అమృత తెలిపారు. సోమవారం అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశ వర్కర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల ముందు ఆశలకు ప్రవేశపెట్టిన 18 వేల రూపాయలు ఫిక్స్ డ్ వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశాలకు ప్రతి నెల 1వ,తేదీన వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశాలలో ఆకాల మృతి చెందిన ఆశాల కుటుంబానికి తక్షణం సాయం కింద ప్రభుత్వం 50 వేల రూపాయలు అందించాలని,వారి కుటుంబం నుంచి అర్హత కలిగిన ఒకరిని ఉద్యోగం కల్పించాలని. కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అశాల సమస్యలను పరిష్కరించే దాకా పోరుబాట కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం మండల నాయకులు సుజాత, కవిత ,సరిత, సువర్ణ, శైలజ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట నియోజవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో పల్లివాడ, ఎల్లంకి, సర్నేనిగూడెం సర్పంచులకు సన్మానం





రామన్నపేట, మార్చి 30 (వార్తా వేదిక సూర్య ): రామన్నపేట నియోజవర్గ సాధనే లక్ష్యంగా పనిచేస్తున్న రామన్నపేట నియోజక సాధన సమితి ఆధ్వర్యంలో అందరి సహకారం ఉండాలని ఆలోచనతో ఈ మధ్యనే ఎన్నికైన సర్పంచులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.అందులో భాగంగానే పల్లివాడ సర్పంచ్ ఖమ్మంపాటి శ్రీనివాస్ ,ఎల్లంకి సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ , సర్నేనిగూడెం సర్పంచ్ గంగాదేవి స్వామి కి సన్మానం చేయడం జరిగింది... రామన్నపేట నియోజకవర్గాన్ని సాధించుకుందామని సర్పంచ్ ల తో జరిగిన చర్చలో వారు సానుకూలంగా స్పందించి ఎలాగైనా రామన్నపేటని నియోజకవర్గంగా చూడాలని మాకు ఉందని తాము కూడా అందులో భాగస్వాములమై సహకరిస్తామని చెప్పారని రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్ గౌడ్ అన్నారు..



సన్మాన కార్యక్రమాలలో పోష బోయిన మల్లేశం, నియోజ కవర్గ సాధన సమితి కార్యదర్శి గడ్డం యాదగిరి , ఏండి. ఫజల్, నకరెక ంటి అశోక్, బో యిన ఆనంద్, పెండెం రవీ ందర్, పోచ బోయిన మల్లేష్, దం డుగుల రాములు, వనం చంద్రమౌళి, శ్రీ రామోజీ నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు..

# పట్టణాన్ని అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలుపుతా

**▶▶ మున్సిపల్ చైర్ పర్సన్ వాణి భరత్ గౌడ్**




యాదగిరిగుట్ట మార్చి 30 ,( వార్త వేదిక సూర్య) : పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ వాణి భరత్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా 2026- 2027వ ఆర్థిక సంవత్సరం యొక్క బడ్జెట్ ప్రత్యేక సమావేశానికి సంబంధించిన అంశాలను ఇందులో చర్చించారు...ఈ సందర్భంగా గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ మాట్లాడుతూ...బడ్జెట్ ఆదాయం 25.71 కోట్లు అని తెలిపారు..పట్టణ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించాం.రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్స్ వంటి ప్రాథమిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించాం. స్వచ్ఛతపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, ప్రతి వార్డు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాం.తాగునీటి సమస్యలు ఎక్కడైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించాం.

“మన పట్టణ అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేయాలి. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించడం మన బాధ్యతన్నారు.. “ప్రతి వార్డులో ప్రాథమిక సదుపాయాలు మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మంచి జీవన ప్రమాణాలు కల్పించాలన్నారు.“ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు..

ప్రజలకు అందుతున్న సేవలను మరింత వేగంగా,పారదర్శకంగా అందించాలనే విషయంపై చర్చించాం. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించాం.పన్నులు, ఆదాయ వనరుల పెంపు ద్వారా మున్సిపాలిటీ ఆర్థిక స్థితి బలపడేలా కృషి చేయాలని సూచించారు.ప్రజల సమస్యలను వినేందుకు వార్డు స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లింగస్వామి మున్సిపల్ వైస్ చైర్మన్ రమ్య రామచందర్ మరియు వార్డు సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అరూర్ సబ్ స్టేషన్ పరిధిలో కరెంటు కోతలు

**▶▶ ఎండిపోతున్న పైరు లబోదిబోమంటున్న రైతన్నలు**

**▶▶ కూచిమల్ల నాగేష్, సన్నకారు రైతు**

వలిగొండ,మార్చి 30(వార్తా వేదిక సూర్య) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో కరెంటు కోతలతో నీరు లేక అల్లాడిపోతున్న వరి పంటలు, లబోదిబో అంటున్న రైతన్నలు. వెలువర్తి గ్రామంలో కొంత భాగం అరూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉండడం వలన ఆ ఫీల్డర్ కు సంబంధించిన అధికారులు సమయానికి కరెంటు ఇవ్వకుండా కోతలు పెడుతూ వెలువర్తి ఫీల్డర్ పై చిన్నచూపు చూస్తున్నారని గ్రామానికి చెందిన రైతు కూచిమల్ల నాగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. వెలువర్తి గ్రామ సబ్ స్టేషన్ లో సమయానికి కరెంటు ఇస్తున్నారని, అరూర్ సబ్ స్టేషన్ పరిధి అధికారులు మాత్రం కరెంటు కోతలు పెడుతున్నారని ఒకే గ్రామంలో రెండు రకాల విద్యుత్ సరఫరా ఉండడం వలన కొంతమంది రైతులకు నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతిరోజు పలుమార్లు విద్యుత్ సరఫరా నిలిపివేయడం వలన పారిన మడే పారుతూ చివరి మడికి నీరు అందక పైరు ఎండిపోతుందని, ఆరుగాలం కష్టపడి చివరికి విద్యుత్ అధికారుల వలన నష్టం జరుగుతుందని రైతులు కంటతడి పెడుతున్నారు. అరూర్ సబ్ స్టేషన్ పరిధి విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకొని నాణ్యమైన కరెంటు అందించాలని





రైతన్నలు పైఅధికారులను కోరుతున్నారు. లేనియెడల వెలువర్తి గ్రామానికి చెందిన రైతులు అరూర్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**- కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లకు వినతి**



మోత్కూరు, మార్చి 30 (వార్తా వేదిక సూర్య): మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆ నియోజకవర్గ సాధన సమితి నాయకులు గుజ్జ సోమ నర్సయ్య ,దబ్బేటి సోంబాబు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణిలో మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ కలెక్టర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కలెక్టర్ వెంకారెడ్డి లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 40 ఏళ్ల క్రితం క్రితమే మోత్కూరు మండలం తాలుకా కేంద్రంగా కొనసాగిందని, నాటి ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి నేడు యాదాద్రి జిల్లాలో కొనసాగుతున్న మోత్కూరు మండలం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగానే అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందన్నారు. మోత్కూరు మండలానికి అనుసంధానంగా అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు( ఎం) మండలాలు ఉన్నాయని ఆయా మండలాలు కేవలం 10 కిలోమీటర్ల పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో రామన్నపేట నియోజకవర్గంలో ఉన్న మోత్కూరును 2009 నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా రామన్నపేట నియోజకవర్గాన్ని రద్దుచేసి అందులో ఉన్న మండలాలను చిన్నభిన్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మండలంలో కొనసాగిన మోత్కూరు మండలం మున్సిపాలిటీగా ఏడేళ్ల క్రితం ఏర్పడిందన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ,సబ్ రిజిస్టర్, ఎక్సైజ్ ఎస్సీ గురుకుల పాఠశాల కళాశాలలతో పాటు ఆర్టీసీ బస్ స్టేషన్ లు ఉన్నాయని తెలిపారు. ఈ బస్ స్టేషన్ నుండి ఈ నాలుగు మండలాల పరిధిలో దాదాపు అన్ని గ్రామాలకు సౌకర్యం ఉన్నాయని పేర్కొన్నారు. మోత్కూరు మండలాన్ని నియో జకవర్గంతో పాటు రెవెన్యూ డివిజన్, కోర్టు ఏర్పాటు చేయవ ల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మోత్కూరు నియోజవర్గం ఏర్పాటుపై కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లకు తాము ఇచ్చిన వినతి పై వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు సోమ నర్సయ్య, సోంబాబు లు తెలిపారు.



## జనగణన సెన్సస్ లో ఉపాధ్యాయులకు పారదర్శకతను పాటించాలి



మోత్కూరు, మార్చి 30 (వార్తా వేదిక సూర్య ): జనగణన సెన్సస్ 2027 కు ఉపాధ్యాయులను జనాభా లెక్కల వీధులలో చేర్చుటలో పారదర్శకతను పాటించాలని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కేనపల్లి వెంకటాచారి, మండల అధ్యక్షులు దర్శనం వెంకన్న అన్నారు. సోమవారం ఈ మేరకు యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ నామ్స్ ప్రకారం జనగణన సెన్సెస్ ను క్రమ పద్ధతి పాటించాలని కోరుతూ డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి అన్నారం సత్తయ్య, మండల నాయకులు గడిపల్లి శ్రీనివాసులు, డి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి గర్భగుడికి ఎయిర్ కండిషన్ అందజేత




మోత్కూరు, మార్చి 30 (వార్తా వేదిక సూర్య ): స్థానిక శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేసే భక్తులకు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రు విజ్ఞప్తి మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్ తక్షణమే స్పందించి 50వేల విలువైన ఏసీ (ఎయిర్ కండిషనర్ ) సోమవారం ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విమల వెంకటేశ్వర్లు దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రు గౌడ్ సభ్యులు అవిశెట్టి అవిలిమల్లు, బయ్యని రాజు,బుర్ర యాదయ్య,పట్టూరి అంజయ్య, బొల్లెపల్లి సీతయ్య, బుర్ర నర్సయ్య, ఉయ్యాల అంజయ్య, బందేల రవి, తొట్ల,యాదగిరి మెతుకు అంజయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం

యాదగిరిగుట్ట మార్చి 30 ( వార్త వేదిక సూర్య ) :ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యాదగిరిగుట్ట నందు ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ప్రారంభించారు . ఈ వైద్య శిబిరంలో ఆరుగురు వైద్య నిపుణులు జనరల్ ఫిజీషియన్, చిన్న పిల్లల డాక్టర్, కంటి డాక్టరు, దంత వైద్య నిపుణులు, స్త్రీ వైద్య నిపుణులు, ఎముకల వైద్యులు పాల్గొన్నారు. రోగులకు కావలసిన వైద్య పరీక్షలు నిర్వహించారు , హెల్త్ సమస్యలపై డాక్టర్స్, రోగులకు అవగాహన కల్పించారు. ఈ క్యాంపులో 207





మంది రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులు ఉచితంగా ఇచ్చారు , ఈ వైద్య శిబిరం లో డాక్టర్ యశోద , డాక్టర్ నీతు జనరల్ ఫిజీషియన్ , డాక్టర్ శ్రీజ ఎముకల, డాక్టర్ రాశి స్త్రీ వైద్య నిపుణులు, డాక్టర్. నబీలా కంటి డాక్టర్ , డాక్టర్ శ్వేత చిన్నపిల్లల వైద్య నిపుణులు , డాక్టర్ సునాంగలి దంత వైద్య నిపుణులు , డాక్టర్ పావని మెడికల్ ఆఫీసర్, డాక్టర్ హరీష్, డాక్టర్ అనిత మరియు మున్సిపల్ కౌన్సిలర్స్, వెంకటయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, సూపర్వైజర్స్, సిస్టర్స్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గుండాలలో ఆశా వర్కర్ల నిరసన

**▶▶ వేతనాల పెంపుపై మాట తప్పిన ప్రభుత్వం పని భారం, వేతనాలు పెంచకపోవడం**

**▶▶ లేబర్ కోడ్‌తో కార్మికుల హక్కులు కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం సర్వేల పేరిట తీవ్ర ఒత్తిడి**

**▶▶ ఆందోళనకు సిద్ధమవుతున్న ఆశాలు,కార్మికులు**

గుండాల 30(వార్తవేదిక సూర్య) : గుండాల మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం వద్ద మండుటెండలో బి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు సోమవారం నిరసన తెలిపారు. తమ డిమాండ్ల సాధనకై స్థానిక గుండాల ఆరోగ్య కేంద్రం వద్ద ముట్టడికి యత్నించి అక్కడే బైఠాయించారు.ఈ సందర్భంగా పలువురు ఆశా వర్కర్స్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్ వేతనం వెంటనే అమలు చేయాలన్నారు. ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఆశాల అన్ని సమస్యల పరిష్కారానికి ఎన్‌హెచ్ఎం కింద తగిన నిధులు కేటాయించాలన్నారు. ఆశా వర్కర్లపై పెరుగుతున్న పనిభారం తగ్గించి, అదనపు భత్యాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆశా వర్కర్లకు కూడా వర్తింపజేయాలని కోరారు.గర్భిణీలు, శిశు సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశాలకు ప్రత్యేక గౌరవ వేతనం ఇవ్వాలని, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ వంటి సదుపాయాలు కల్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (బి ఆర్ టి యూ) యూనియన్ గుండాల ఆశా వర్కర్స్ కమిటీ డిమాండ్ చేసింది




ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాసం శోభ,రమ,సుజాత,మహేశ్వరీ, రేణుక,భాగ్యలక్ష్మి, నాజమ, సరిత, వీరాలక్ష్మి, శోభ, అంజమ్మ, నవనీత, కళమ్మ, యాదాలక్ష్మి, కవిత, లావణ్య, భాగ్యమ్మ ,జయలక్ష్మి, సుమలత,తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 304
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
మంగళవారం, మార్చి 31, 2026

## యాదగిరిగుట్ట నరసన్న హుండీ ఆదాయం రూ.1.52 కోట్లు



**యాదగిరిగుట్ట మార్చి 30 ( వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి హుండీలను మంగళవారం ఆలయ సిబ్బంది లెక్కించారు. ఎస్పీఎఫ్ హోంగార్డుల భద్రత నడుమ స్వామి వారి హుండీలను కొండకింద సత్యనారాయణ స్వామి మండపంలోకి తరలించి ఈవో భవాని శంకర్, ఆలయ చైర్మన్ నరసింహమూర్తి పర్యవేక్షణలో కౌంటింగ్ చేపట్టారు. భక్తుల నుండి వచ్చిన 20 రోజుల హుండీ ఆదాయం రూ.1,52,01,420 రూపాయలు వచ్చాయి. స్వామివారికి మిశ్రమ బంగారం 54 గ్రాములు, మిశ్రమ వెండి 2 కిలోల 700 గ్రాములు,విదేశీ కరెన్సీ అమెరికా248 డాలర్లు, ఆస్ట్రేలియా 55 డాలర్లు, ఇంగ్లాండ్ 15 పౌండ్స్, యూఏఈ 95 దిరమ్స్, కెనడా 10 డాలర్స్, నేపాల్ 10, న్యూజిలాండ్ 10 డాలర్స్, సింగపూర్ 27 థాయిలాండ్ 220, మలేషియా 1, టాంజానియా 20,000, సౌదీ అరేబియన్ 50, న్యూజిలాండ్ 20, యూరో 10 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## ప్రభుత్వం తన ఉదాసీనతను బయట పెట్టుకుంటుంది

- ఉద్యమకారుల అరెస్టు అప్రజాస్వామికం
- టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు తడక నర్సింహా కార్యదర్శి సురేందర్
- ఉద్యమకారుల అరెస్టును తీవ్రంగా ఖండించిన టిడబ్ల్యూజేఎఫ్
- సమస్యలు పరిష్కరించకపోతే ప్రత్యక్ష కార్యచరణ ప్రణాళికకు సిద్ధం



**మహేశ్వరం, మార్చి 30, (వార్త వేదిక సూర్య):** స్వరాష్ట్ర సాధన కోసం ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించుకుని ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చుకున్న తరుణంలో ఉద్యమకారుల సంక్షేమం కోసం పోరాడుతున్న వేళ వారిని ముందస్తు అరెస్టుల పేరిట నిర్బంధించడం ప్రజా వ్యతిరేకమని టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు తడక నర్సింహా కార్యదర్శి సురేందర్ ఖండించారు. సోమవారం పలుచోట్ల తెలంగాణ ఉద్యమకారులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజా స్వామీక మని వారు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలు పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నాయని ఇందులో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. షాద్ నగర్ లో వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టు తెలంగాణ ఉద్యమకారులు ఎండి ఖాజాపాషా (కేపి)నీ పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. తెలంగాణ రెండవ విడత ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించిన మీడియా ప్రతినిధులు స్వరాష్ట్రం సాధించుకున్నాక ఇప్పుడు ఇండ్ల వద్దకు వచ్చి జర్నలిస్టులను సైతం అరెస్టు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఉద్యమ వార్తలను వారు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ప్రజలను చైతన్యపరిచారన్నారు. ఆనాడు జర్నలిస్టులు ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించి, రాష్ట్ర సాధన కోసం గళమెత్తారన్నారు. పాత్రికేయ నిబద్ధతలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతుగా వార్తలు, వ్యాసాలు, కథనాలు రాశారన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పలువురు జర్నలిస్టులు తమ వృత్తిని సైతం లెక్కచేయకుండా కూడా త్యాగం చేశారనీ, ఇది ఉద్యమానికి పెద్ద ప్రేరణగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఉద్యమకారుల సంక్షేమాన్ని పట్టించుకోవాలని ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులకు ప్రత్యేక హోదా కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రత్యక్ష కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం ఖాయమని హెచ్చరించారు.

## అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

**బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షుడుగా కటికల శ్రీహరి ముదిరాజ్**



**మహేశ్వరం, మార్చి 30, (వార్త వేదిక సూర్య ) :**అందరి సహకారంతో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షుడు కటికల శ్రీహరి ముదిరాజ్ అన్నారు. మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు కటికల శ్రీహరి ముదిరాజ్, ఉప అధ్యక్షులు.పామ్. శేఖర్ రెడ్డి ఏ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వౌళవోజ్, సుభాష్,.జెనిగే మహేష్ యాదవ్,కోశాధికారి ఎర్రవాపు రత్నం యూత్ అధ్యక్షులు జెనిగే శేఖర్ యాదవ్,ప్రధాన కార్యదర్శి వౌళవోజ్. యోగి,యూత్ ఉప అధ్యక్షులు రాజమౌని. కొండల్,బీసీ సెల్ అధ్యక్షులు సంపంగి. చిన్న రాజు,బీసీ సెల్ ఉప అధ్యక్షులు జెనిగే. కృష్ణ యాదవ్,ప్రధాన కార్యదర్శి ఏడ్ల. సురేష్ ఎస్సి సెల్ అధ్యక్షులు భయగాళ్ల దర్శన్ ప్రధాన కార్యదర్శి మంచాల కుమార్ మైనార్టీ అధ్యక్షులు షేక్ జంగీర్ మహిళా అధ్యక్షురాలు సబితా రైతు అధ్యక్షులు మెది రెడ్డి రంగారెడ్డిసోషల్ మీడియో ఏనుగు. కరుణాకర్,అడ్డెకర్. శ్రీకాంత్, జంగయ్య. రమేష్, మాజీ. ఉప సర్పంచ్ గోవర్ధన్. మంచాల రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షుడు కటికల శ్రీహరి ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం అందరితో కలిసి పార్టీలు ముందుకు తీసుకెళ్తారని ఆయన అన్నారు. నన్ను గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఒంటిపూట బడి.. జాగ్రత్తలు తప్పనిసరి

- పిల్లలను ఓ కంట కనిపెట్టాల్సిందే..
- ఆడుకుంటూ వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఆటలపై దృష్టి సారించేలా ప్రయత్నం చేస్తే మేలు

**మోత్కూరు, మార్చి 30 (వార్త వేదిక సూర్య ):** ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎండల తీవ్రతల బట్టి ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది మార్చి 16 నుంచి ఒక్క పూట బడి నడిపిస్తుంది. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాతనే విద్యార్థులను ఇంటికి పంపిస్తోంది. మధ్యాహ్నం తర్వాత పాఠశాల లేకపోవడంతో. పిల్లలు ఆడుకునేందుకు బయటకి వెళ్తున్నారు. ఇలా అనేకమంది పిల్లలు ఆటపాటలల్లో మునిగి తేలుతున్నారు. ఇలాంటి ఆనంద సమయాల్లో విషాదాలు పొంచి ఉంటాయని తల్లిదండ్రులు గ్రహించాలి.





### పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలి..

ఒంటి పూట బడి సమయంలోనూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులపై మరింత శ్రద్ధ తీసుకోవాలి. పాఠశాలలో స్వచ్ఛమైన త్రాగునీటి వసతితో పాటు ఓ.ఆర్. ఎస్. ఎస్. ప్యాకెట్లు, ప్రాథమిక చికిత్సలను కిట్లు అందుబాటులో ఉండేలా చూడాలని ఉన్నతా అధికారులు ఇప్పటికే ఆదేశించారు. తరగతి గదులల్లో ఫ్యాన్లు తిరిగేటట్లు శ్రద్ధ తీసుకోవాలి. మధ్యాహ్న భోజనం నీడ (చెట్ల క్రింద ) కూర్చొని తినేలా ఏర్పాట్లు చేయాలి. ఎండలో ఆటలాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.


### బావులు చెరువుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో చెరువులు, కుంటలు ఉపాధి హామీలో మట్టి తీసిన గుంతలలో ప్రస్తుతం నీరు నిల్వ ఉంటుంది. విద్యార్థులు అటు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. బావులలో సరదా కోసం ఈత నేర్చుకునేందుకు వెళ్లి విద్యార్థులు మునిగిపోయిన విషాద ఘటనలను ప్రతి ఏటా పదుల సంఖ్యలో ఉంటున్నాయి.

### డ్రైవింగ్ మోజులో..

ద్విచక్ర వాహనాలు, సైకిళ్లపై మోజుతో కొంతమంది విద్యార్థులు ఇళ్లలో తల్లిదండ్రులకు చెప్పకుండా రోడ్డెక్కితే ప్రమాదాల బారిన పడే ఆకారం అధికంగా ఉంటుంది. బడి వదలగానే పిల్లలు సమయం దొరికిందని ఎండలలో ఆడుతూ వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. మరి కొంతమంది ఇంట్లో ఖాళీగా వీడియో గేమ్స్ టీవీ కంప్యూటర్లకు అతుక్కుపోతున్నారు. తద్వారా దృష్టి లోపాలతో పాటు మానసిక బలహీనులుగా మారే అవకాశం ఉంది. వీటి విషయాలల్లో జాగ్రత్త వహించాలి. తల్లిదండ్రులు సరదాగా సమయం కేటాయించి, పిల్లలతో ఉంటూ ఆటలు ఆడిపించాలి.

### ఎక్కువగా నీరు తీసుకోవాలి



పిల్లలు మధ్యాహ్నం బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండేలా తల్లిదండ్రులు చూసుకోవాలి. ఎండలో ఎక్కువైనా కొద్దీ పిల్లలు ఆహారం తీసుకునేందుకు మారం చేసే అవకాశం ఉంది. వారికి ఇష్టమైన ద్రవపదార్థాలు పండ్ల రసాలు ఎక్కువగా తీసుకునేలా చొరవ తీసుకోవాలి.

**పి. హెచ్ సి డాక్టర్ హేమంత్ కుమార్**

### జాగ్రత్తలు అవసరం..

ఉదయాన్నే ఖచ్చితంగా పిల్లలకు అల్పాహారం పెట్టి పాఠశాలలకు పంపించాలి. వాటర్ బాటిల్ (నీళ్ల సీసా ) వెంట తీసుకెళ్లేలా చొరవ చూపాలి. ఉదయం 7 :30 గంటల లోపు బడికి పంపించే ందుకు శ్రద్ద తీసుకోవాలి. మధ్యాహ్నం భోజనం 12:30 ప్రభుత్వపాఠశాలలో వడ్డిస్తారు. దూర ప్రాంత విద్యార్థులు ఎండలో నడిచి వెళ్లకుండా ఆటోలు, ఇతర వాహనాలలో ఏర్పాట్లు చేసుకోవాలి.

## మోత్కూరు మున్సిపల్ బడ్జెట్ 44.62 రూ.ఆమోదం

**మోత్కూరు, మార్చి 30 (వార్తా వేదిక సూర్య ) :** మోత్కూరు మున్సిపాలిటీ 2026బి27 ఆర్థిక సంవత్సరానికి 44 కోట్ల 62 లక్షల 30 వేల ఆదాయంగా బడ్జెట్ ఆమోదం వేసినట్లు మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ 2026బి2027 సంవత్సరానికి 44 కోట్ల 60 లక్షల 96 వేల రూపాయలు వ్యయంగా అంచనా వేశామని, ఇందులో 1,34 వేల రూపాయలు మిగుల్ బడ్జెట్ అంచనా వేసినట్లు తెలిపారు. తీర్మాణాలు ఈ కౌన్సిల్ సమావేశంలో వీధి కుక్కలు, కోతుల నుండి ప్రజల సంరక్షణ, వేసవికాలంలో ప్రజలకు ఇబ్బందులు కాకుండా త్రాగునీరు అందించాలని, తీర్మానం చేశారు. గతంలో మిగిలిపోయినట్టువంటి అభివృద్ధి పనులను పూర్తి చేయుటకు కావాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుండి తీసుకు రావాలని నిర్ణయం తీసుకున్నారు. పబ్లిక్ రద్దీగా ఉన్న ప్రదేశాలలో మోడ్రన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయుట, తై బజార్ కు వేలం వేయుట, అంబేద్కర్ చౌరస్తా సమీపంలోని హెచ్. డి. ఎఫ్. సి. బ్యాంక్ బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేయుట పట్టణంలో వరద కాల్వ ఇరువైపులా పెన్సిలింగ్ చేసి మురికి కాల్వను శుద్ధి చేయుట, ఇతర వివిధ పనులపై కౌన్సిల్ సభ్యులు తీర్మానాలు చేసినట్లు కమీషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల, సుల్తాన్ స్వామి, కొండ శోభ సోంమల్లు, మొగుళ్ళ అనురాధ శ్రీనివాస్ రెడ్డి, గనగాని శైలజ నర్సయ్య, పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, బీసు శ్రీకాంత్, నల్ల మధు, కారుపోతుల వెంకన్న , మెంట రమణ నగేష్ మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, అకౌంటెంట్ మత్స్యగిరి, వాడు ఆఫీసర్లు మహేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.




## సుధాకర్ రెడ్డి దశదినకర్మ లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ, మార్చి 30(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సోమవారం కుంభం సుధాకర్ రెడ్డి దశదినకర్మ లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దబావి నూతన పంచాయతీ కార్యదర్శిగా దూసరి శరణ్య బాధ్యతల స్వీకరణ

- ఘనంగా స్వాగతం పలికిన సర్పంచ్ ఏర్పుల రజిత శ్రీరాములు

**మోటకొండూరుమార్చి 30 (వార్తా వేదిక సూర్య ) :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని పెద్దబావి గ్రామ (శాకంపల్లి) నూతన పంచాయతీ కార్యదర్శి గా దూసరి శరణ్య సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న ఈ స్థానంలో ప్రభుత్వం ఆమెను నియమించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యదర్శికి గ్రామ సర్పంచ్ ఏర్పుల రజిత శ్రీరాములు ముదిరాజ్ వారిని శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఏర్పుల రజిత శ్రీరాములు మాట్లాడుతూ నూతన కార్యదర్శి సహకారంతో గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని, ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యదర్శి దూసరి శరణ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి, పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని, సర్పంచ్ మరియు వార్డు సభ్యుల సమన్వయంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు, ఉపసర్పంచ్ అంజిరెడ్డి వాకిటి మల్లారెడ్డి, జల్తరు రాజు, బంద రజిత ,వేల్పుల నాగరాణి ,సాపిడి నవ్య , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సాపిడి ఉపేందర్ ,సతీష్, మాటూరు గ్రామ సెక్రెటరీ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరం తై బజార్ 7,80,000 దక్కించుకున్న మిద్దింటి సిద్దు





**మహేశ్వరం మార్చి 30 (వార్త వేదిక సూర్య)** మహేశ్వరం గ్రామపంచాయతీ నందు ప్రతి శుక్రవారం నిర్వహించే తైబజార్,మేకల సంత 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామ సర్పంచ్ శ్రీ మునగపాటి నవీన్, అద్యక్షతన మహేశ్వరం మండల అభివృద్ధి అధికారి పి శైలజా రెడ్డి, మండల పంచాయతీ అధికారి . రవీందర్ రెడ్డి,పాలక వర్గ సభ్యుల ఆద్వర్యంలో గ్రామ పంచాయతీ మహేశ్వరం కార్యాలయము ఆవరణలో సోమవారం రోజున ఉదయం 10.30 గంటలకు వేలం పాట నిర్వహించగ ఇట్టి వేలం పాటలో శ్రీ మిద్దింటి సిద్దు తండ్రి మిద్దింటి యాదయ్య, 7,80,000/- లకు మొదటి వేలం పాటదారుగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను తైబజార్, మేకల సంతను కైవసం చేసుకోవడం జరిగింది. మరియు కూరగాయల మార్కెట్ ను శ్రీ ఏపూరి ప్రభాకర్ తండ్రి ఏపూరి రాములు, 2,00,000/- లకు మొదటి వేలం పాటదారుగా సొంతం చేసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో ఉప సర్పంచ్ శ్రీ జొరల రమేశ్ , వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టామ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, వేలం పాటదారులు మరియు పంచాయతీ కార్యదర్శి సుజాత,పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**